జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | బుధవారం 20 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## తారక్‌కు టీడీపీ మధ్య..

# వైసీపీ

- ఎన్టీఆర్ వర్సెస్ కూటమి అనే పరిస్థితికి తీసుకొస్తున్నారు కొందరు నేతలు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మరింత ఆజ్యం పోస్తున్నారు.
- ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్లో జరిపిన సంభాషణ లీక్
- దీంతో ఒక్కసారిగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి
- దీంతో అనంతపురం ఉద్రిక్తంగా మారింది. జూనియర్ ఎన్టీఆర్‌కు టిడిపి అగ్రనాయకత్వం పెద్దగా సహకరించడం లేదన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కామెంట్స్




**విజయవాడ**

జూనియర్ ఎన్టీఆర్ వర్సెస్ కూటమి అనే పరిస్థితికి తీసుకొస్తున్నారు కొందరు నేతలు. దీనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మరింత ఆజ్యం పోస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో ఆడియో వైరల్ గా మారింది. ఇటీవల జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 చిత్రం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్లో జరిపిన సంభాషణ లీక్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో అనంతపురం ఉద్రిక్తంగా మారింది. జూనియర్ ఎన్టీఆర్ కు టిడిపి అగ్రనాయకత్వం పెద్దగా సహకరించడం లేదన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కామెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ సినిమా విడుదల అయింది. ఆ సినిమా ప్రదర్శన విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్యే. అయితే ఆడియో లీక్ కావడంతో.. అది తన వాయిస్ కాదని.. రాజకీయ దురుద్దేశంతో - మిగతా3లో



## అమెరికా సుంకాల ప్రభావం.. రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

- టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు
- ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్ఎంఈలకూ ఇబ్బందులే
- ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు

## పీ4 కింద దత్తత..

# స్వచ్ఛందమే

- పీ4.. సమాజానికి తిరిగి ఇవ్వాలనే 'గివ్ బ్యాక్' సిద్ధాంతం
- పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే.
- పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలి
- గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలి
- సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి**

పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళ వారం ప్రారంభించారు. పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇవాళ పీ4 పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని - మిగతా3లో



## మరింత మెరుగ్గా.. బీసీ హాస్టళ్ల నిర్వహణ

- వంద మార్కులతో హాస్టళ్ల పనితీరు అంచనా
- విభాగాల వారీగా మార్కులు కేటాయింపు
- విద్యార్థుల హాజరుకు 10 మార్కులు
- ఉత్తీర్ణతా శాతానికి 40 మార్కులు
- పీ-4 మోడల్ అమలుకు 6 మార్కులు
- అత్యధిక మార్కులు సాధించిన వార్డెన్లకు బదిలీలు, పదోన్నతుల్లో ప్రాధాన్యం
- బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం : మంత్రి సవిత



## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

- 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం
- నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదికలో వెల్లడి

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై

# చర్యలకు ప్రత్యేక చట్టం

- వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం
- అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభద్రతావాభానికి గురి చేస్తున్నారు
- ఎపి బ్రాండ్‌ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు
- సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు
- శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం దానిపై విచారణ జరుగుతోంది
- రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత.



**అమరావతి**

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా భావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు - మిగతా3లో



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- ఇండియా కూటమి తరపున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ



## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు


- ప్రధాని నరేంద్ర మోదీ
- ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారు.
- రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారు.

# అమెరికా సుంకాల ప్రభావం..

# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

**న్యూఢిల్లీ :** అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పైనే ప్రధానంగా ఆధారపడిన భారత వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 3 లక్షలదాకా ఉద్యోగాలు రిస్క్‌లో పడవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం.

.దేశంలో పెద్ద ఎత్తున ఉండే డిమాండ్, అమెరికాయేతర దేశాలకు భారీగా జరుగుతున్న ఎగుమతుల వల్ల సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని కొందరు చెప్తున్నా.. మెజారిటీ విశ్లేషకులు మాత్రం కీలక రంగాలు కుదేలేనన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన విడిభాగాల తయారీ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లు ఒడిదొడుకులకు గురి కావచ్చంటున్నారు. ఔషధ రంగం వంటి ఒకట్రెండు ఇండస్ట్రీలపై టారిఫ్‌ల ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చంటూనే.. చివరకు ఐటీ సేవలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా ప్రభావితం కావచ్చని చెప్తుండటం ఆందోళనల్ని రేకెత్తిస్తున్నది. కొత్త కొలువుల్లేవ్.. పాత పనులుండవ్ భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల ఎగుమతుల్లో మెజారిటీ వాటా అమెరికాదే. అందుకే ఆ దేశం టారిఫ్‌లు ఇప్పుడు ఈ



రంగాల్లో ప్రకంపనల్ని పుట్టిస్తున్నాయి. పెరిగే సుంకాల భారం.. అమెరికాలో భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల వస్తూత్పత్తుల ధరల్ని పెంచగలవు. ఇదే జరిగితే మార్కెట్‌లో అమ్మకాలు పడిపోతాయి. ప్రత్యామ్నాయంగా అమెరికన్లు ఇతర దేశాల నుంచి వస్తున్న వస్త్ర, రత్నాలు-ఆభరణాల వైపు చూసే వీలున్నది. దీంతో క్షీణించే ఎగుమతులు.. ఉత్పత్తి తగ్గుదలకు దారితీస్తే అంతిమంగా వ్యయ నియంత్రణ, ఉద్యోగుల తొలగింపులు, నష్టాల్లో ఉన్న సంస్థల మూసివేతలే ఉంటాయని ఆయా రంగాల నిపుణులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సుంకాలు ఇలాగే కొనసాగితే దేశీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 2 నుంచి 3 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డట్టేనని అంచనా వేస్తున్నారు. ఇక ఉన్న ఉద్యోగాలనే తీసేసే కంపెనీలు.. కొత్తగా నియామకాలకు ఎందుకు వెళ్తాయని కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో ఉద్యోగావకాశాలూ సన్నగిల్లుతాయని పలువురు పేర్కొంటున్నారు. తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో లాజిస్టిక్ వర్కర్లు, షాప్-ఫ్లోర్ వర్కర్లు, సేల్స్ సిబ్బందికి ఇబ్బందులేనన్న అంచనాలున్నాయి. టెక్స్‌టైల్స్, ఆటో కంపోనెంట్స్, వ్యవసాయ, రత్నాలు-ఆభరణాల రంగాలు అమెరికా సుంకాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే వీలున్నది. టారిఫ్‌లు 6 నెలలు ఇలాగే ఉంటే అత్యధికంగా జీవనోపాధినిస్తున్న వస్త్ర పరిశ్రమల్లో లక్ష ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నది. సూరత్, ముంబై సీప్జ్ వంటి రత్నాల హబ్‌ల్లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులు రిస్కను ఎదుర్కొంటారు. ఎలక్ట్రానిక్స్, రత్నాలు-ఆభరణాలు, టెక్స్‌టైల్స్, వాహన విడిభాగాలు, తోలు, పాదరక్షలు, రొయ్యలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు అమెరికా టారిఫ్‌లతో ప్రభావితం అవుతాయి. ఇప్పటికే ఆయా రంగాల్లోని కంపెనీలు వ్యయ నియంత్రణ చేయడం, కొత్త నియామకాల ప్రక్రియను ఆపేస్తున్నాయి.

## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

**న్యూ ఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఔఈఉూ-5) 2019?21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవి ధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

**అనీమియా అంటే ఏంటీ..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట



వేయొచ్చని చెబుతున్నారు.

**అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..**

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ః12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

## 40 అంతస్తుల భవనమంత పొడవైన రాకెట్ నిర్మిస్తున్నాం..

# వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపారన్నారు. ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను



పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు 40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం %+ూాా-7=% ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత %+ూాా%-7 (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

## 'నేను మారాను.. మీరే ఏం మారలేదు'.. నవ్వులు పూయించిన జెలెన్‌స్కీ-ట్రంప్

వైట్‌హౌజ్ వేదికగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన శాంతి చర్చలలో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి. జెలెన్‌స్కీ సూట్ అద్భుతంగా ఉందంటూ అమెరికా మీడియా ప్రతినిధు లు పేర్కొనగా.. తాను అదే చెప్పానంటూ ట్రంప్ అనడంతో నవ్వులు విరబూశాయి. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు సోమవారం ఒవెల్ ఆఫీస్‌లో ట్రంప్-జెలెన్‌స్కీ, ఈయూ దేశాధినేతల మధ్య జరిగిన తాజా భేటీ పూర్తిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. అధ్యక్షులు ఇద్దరూ యుద్ధం ముగింపు ప్రయత్నాలపై సానుకూల ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో.. "ఈ సూట్‌లో మీరు అద్భుతంగా కనిపిస్తున్నారు. బాగున్నారు" అని గతంలో జెలెన్‌స్కీని విమర్శించిన బ్రియాన్ గ్లెన్ ప్రశంసలు కురిపించడం విశేషం. ట్రంప్ వెంటనే జోక్యం చేసుకొని.. గతంలో మీపై మాటలతో దాడి చేసింది కూడా ఈ విలేకరేనని చెప్పారు. "అవును నాకు గుర్తుంది" అని జెలెన్‌స్కీ బదులిచ్చారు. ఆ వెంటనే 'మీరు అదే సూట్‌లో ఉన్నారు. నేను



మాత్రం మార్చుకున్నాను' అని గ్లెన్‌ను ఉద్దేశిస్తూ జెలెన్‌స్కీ చెప్పడంతో ట్రంప్‌తో పాటు అక్కడ ఉన్నవారంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్‌జెలెన్‌స్కీలు వైట్‌హౌస్‌లో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమావేశం వాడీవేడిగా జరగడంతో అప్పుడు జెలెన్‌స్కీ వేసుకున్న డ్రెస్‌పై అమెరికా అధ్యక్షుడు సహా అక్కడి మీడియా విమర్శలు గుప్పించింది. టీ షర్టుతోనే వైట్‌హౌస్‌లో అధికారిక భేటీలో పాల్గొనడం విమర్శలకు కారణమైంది. ఆక్రమంలో కన్జర్వేటివ్ రిపోర్టర్ బ్రియాన్ గ్లెన్.. "మీరెందుకు సూట్ వేసుకోలేదు? దేశంలోనే అత్యున్నత కార్యాలయాన్ని మీరు గౌరవించడం లేదని అనేకమంది అమెరికన్లు అనుకుంటున్నారు. అసలు మీకు సొంత సూట్ ఉందా?" అని జెలెన్‌స్కీని నేరుగా ప్రశ్నించారు. దానికి జెలెన్‌స్కీ బదులిస్తూ.. యుద్ధం ముగిసిన తర్వాత సూట్ వేసుకుంటానని వివరించారు. ఇక.. తాజా భేటీలో.. జెలెన్‌స్కీ భార్య ఒలెనా జెలెన్‌స్కా రాసిన ఓ లేఖను ట్రంప్‌కు బహుకరించారు. "ఇది నా సతీమణి, ఉక్రెయిన్ ప్రథమ మహిళ రాసిన లేఖ. కానీ, ఇది మీకు కాదు.. మీ భార్య కోసం" అనడంతో అక్కడ నవ్వులు విరబూశాయి. రాజకీయాల్లోకి రాకముందు జెలెన్‌స్కీ సినిమాలు, స్టేజ్ షోల్లో నటించేవారు. అలాగే.. ఒలెనా ఒక రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి



**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరనేదానిపై ఊహాగానాలకు ఇండియా కూటమి తెర దించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి(79) పేరును ఖరారు చేసింది. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ ప్రకటన చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. వ్యవసాయం కుటుంబంలో జన్మించారీయన. ఉస్మానియా యూనివర్సిటీలో(1971లో) చదివారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2007 జనవరి 12న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నాలుగున్నరేళ్లు సుప్రీం కోర్టులో పని చేశారు. నల్లధనం కేసులపై కేంద్ర ప్రభుత్వ అలసత్వాన్ని విమర్శిస్తూ, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే.. సాల్వా జుడుమ్ (మావోయిస్టులపై చర్యల కోసం గిరిజన యువకులను నియమించడం) చట్టవిరుద్ధమని తీర్పు ఇచ్చారు. 2011 జూలై 8న సుప్రీం కోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశారు. రిటైర్డ్ అయ్యాక.. గోవాకు మొట్టమొదటి లోకాయుక్త చైర్మన్‌గా పని చేశారు. 2024 డిసెంబర్‌లో హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ %డ% మీడియేషన్ సెంటర్ శాశ్వత ట్రస్టీగా బాధ్యతలు చేపట్టారు. ఎన్డీయే కూటమి తరఫున బీజేపీకి చెందిన రాధాకృష్ణన్ పేరు ఖరారైన సంగతి తెలిసిందే. అయితే.. ఇండియా కూటమి తరఫున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ నెలకొంది. తెరపైకి తమిళనాడుకు చెందిన ఇద్దరి పేర్లతో(ఓ రాజకీయ నేత, ఓ పొలిటీషియన్) పాటు గాంధీ మనవడు తుషార్ గాంధీ పేర్లు కూడా వచ్చాయి. చివరకు ఆ ఉత్కంఠకు తెర దించుతూ న్యాయకోవిదుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఖరారు చేసింది. ఈ నెల 21వ తేదీన ఆయన నామినేషన్ వేయనున్నారు.

**గట్టి పోటీ.. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి పేరు ఖరారు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రొఫైల్..**

1946, జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. హైదరాబాద్‌లో చదువుకుని.. ఉస్మానియా వర్సిటీ నుంచి న్యాయ విద్య పూర్తి చేశారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి చాంబర్‌లో జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు(హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988, ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ ప్రభుత్వ న్యాయవాది(1988%-%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%-%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1993 జనవరి 8న ఉస్మానియా విశ్వవిద్యాలయం లీగల్ అడ్వైజర్, స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. 1995, మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005, డిసెంబర్ 5న ప్రధాన న్యాయమూర్తిగా గౌహతి హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2007, జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011, జూలై 8న పదవీ విరమణ పొందారు.ం

## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

**ఢిల్లీ:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్థాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని.. భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయ్యిందని..ఎన్డీఏ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు

## భారత్-చైనా సంబంధాల్లో మరో మలుపు..

## ఎరువుల సరఫరాకు చైనా ఓకే

**న్యూఢిల్లీ:** భారత్- చైనా సంబంధాలు ఉద్రిక్తతల దశ నుంచి సాధారణ స్థాయికి క్రమంగా చేరుకుంటున్నాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాంగ్ యి తమ దేశం భారత్‌కు అవసరమైన ఎరువులు, అరుదైన భూ



ఖనిజాలు, టన్నెల్ బోరింగ్ యంత్రాలు (టీబీఎం) సరఫరాను తిరిగి ప్రారంభిస్తుందని హామీ ఇచ్చారు. గత నెలలో జైశంకర్ తన చైనా పర్యటనలో.. యూరియా, అరుదైన భూ ఖనిజాలు, టీబీఎం సరఫరాల అంశాన్ని చైనా మంత్రి వాంగ్ యి దగ్గర ప్రస్తావించారు. దీనికి ఇప్పుడు చైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. కాగా తైవాన్ విషయంలో భారత వైఖరిలో ఎటువంటి మార్పు లేదని విదేశాంగ మంత్రి జైశంకర్ చైనా ప్రతినిధి ఎదుట స్పష్టం చేశారు. చైనా ఏడాదిగా భారత దిగుమతులపై బ్రేక్ వేసింది. అయితే ఇప్పుడు తాజాగా చైనా తమ దేశపు ఎరువులు, టీబీఎం, అరుదైన భూ ఖనిజాలను సరఫరా చేయడానికి అంగీకరించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయడానికి ఉదాహరణగా నిలిచింది. ఇకపై చైనా దాదాపు 30 శాతం ఎరువులను భారతదేశానికి సరఫరా చేయనుంది. అలాగే అరుదైన భూ ఖనిజాలను పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి టన్నెల్ బోరింగ్ యంత్రాలను సరఫరా చేయనుంది. జైశంకర్-వాంగ్ సమావేశంలో సరిహద్దులకు సంబంధించిన చర్చలేవీ జరగలేదు. దీనిపై ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ చర్చించనున్నారని సమాచారం. వీరి భేటీ ప్రధానంగా 3488 కి.మీ వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)పై బలగాల తీవ్రతను తగ్గించడంపై దృష్టి పెట్టనుంది. లడఖ్‌లో సరిహద్దు ఘర్షణ, పెట్రోలింగ్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత్- చైనా సైన్య బలగాలు ఇప్పటికీ సరిహద్దుల్లో మోహరించి ఉన్నాయి.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు ప్రత్యేక చట్టం

-మొదటిపేజీ తరువాయి

చేపట్టనుందని స్పష్టం చేశారు.అంతేగాక ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుప్ప్రచారాన్ని చేస్తోందని హోం మంత్రి అనిత విమర్శించారు.ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,నేతన్నలకు,నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్,స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిచండం జరిగిందని అన్నారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ది పొందారని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం



రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సియం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు.ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు.అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోపుతామని శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం-ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు:మంత్రి అనిత పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు.ఈఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నాని తెలిపారు.

# పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు సీఎం చంద్రబాబు.

పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**64 లక్షల మందికి పెన్షన్లు..**

‘సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు’ అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**కరెంట్ చార్జీలను తగ్గించాం**

అగ్రిటెక్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం.
లాజిస్టిక్స్‌పైనా పెద్ద ఎత్తున శ్రద్ధ పెట్టాం.
ఇప్పుడు కరెంట్ చార్జీలను తగ్గించాం.
సొంత ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి సోలార్ వల్ల చేయగలుగుతున్నాం.
స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇచ్చాం.
704 సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్‌లో వాట్సాప్‌లో అందుబాటులోకి తెచ్చాం.
టెక్నాలజీని ఉపయోగించుకుంటే చాలా వరకూ ప్రయోజనం ఉంటుంది.
ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలం ఇవ్వడం , గ్యాస్ , సోలార్ , డిజిటల్ కనెక్టివిటీ ఇవ్వడం వంటివి చేస్తున్నాం.
ఒక ఫ్యామిలీ ఒక ఎంట్రపెన్యూర్ అనే విధానం తీసుకున్నాం.
2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం.
2020 విజన్ డాక్యుమెంట్ చెప్పాం... ఇప్పుడు ఊహించిన దానికంటే ఎక్కువ హైదరాబాద్‌లో చూస్తున్నాం.
దేశంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం మరోసారి వైకుంఠపాళి ఆడకుండా ప్రజలు నమ్మకం ఉంచి కొనసాగిస్తే 2047 నాటికి నెంబర్ వన్ అవుతాం.
అట్టడుగున సమాజంలో ఉన్నవారు చదువు, వైద్యం కూడా పొందలేకపోతున్నారు.
ఒక వ్యక్తి ఒకేసారి 121 కేజీల బంగారం అంటే రూ.140 కోట్లు పీ4కు ఇచ్చారు.
అందరం ఓ రోజు చనిపోతాం ఎవ్వరూ శాశ్వతం కాదు.
కొంతమంది జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటారు ...కొందరు దుర్వినియోగం చేసుకుంటారు.
చనిపోయాక కూడా పదిమంది గుర్తుపెట్టుకునే పనులు చేయాలి...అందుకే మానవత్వంతో ముందుకు పోవాలి.
సమాజం ఇచ్చిన అవకాశాన్ని నేనే సద్వినియోగం చేస్తున్నా...
మీరు కూడా మీ అవకాశాన్ని సద్వినియోగం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.
సంపద సృష్టించాలి..
దానధర్మాలు చేయడం మనకు కొత్తకాదు.. మన పూర్వీకుల నుంచి వచ్చిన సాంప్రదాయం ఇది.
శక్తిమేరకు దానధర్మాలు చేస్తునే ఉంటారు... తూర్పు గోదావరిలో డొక్కా సీతమ్మ అన్నపూర్ణగా ఆకలి తీర్చారు.
డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధిగా ఎవరు వచ్చినా అన్నం పెట్టిన దాతగా చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది.
హెచ్‌సీఎల్ ఫౌండేషన్, కీర్తి , కిషోర్ కుమార్ , మెగా కృష్ణారెడ్డితో పాటు, నూజీవీడు సీడ్స్ నుంచి కొందరూ ఎన్నారైలు తమ ఆలోచనలు చెప్పారు.
ఐర్లాండ్ నుంచి వచ్చిన కార్తికేయను అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన నుంచి చదివిస్తే ఇప్పుడు గుర్తుపెట్టుకుని వచ్చి భాగస్వామి అవుతామంటున్నారు.
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రెండు శాతం వరకూ తీసుకువచ్చారు.
దేశంలో సంపద సృష్టించడం చాలా కష్టంగా ఉండేది.
ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం సులభమైంది.
మంచి రోడ్లు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్‌లు బాగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం...**

త్వరలోనే అమెరికా, చైనా తర్వాత భారత్ త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది.
రూ. 33వేలకోట్లు పెన్షన్‌ల రూపంలో పేదలకు కూటమి ప్రభుత్వం ఇస్తుంది. పేదల సేవ పేరుతో ఇంటికే వచ్చి అధికారులు వీటిని అందిస్తున్నారు.
ఆగస్టు 1వ తేదీన పెన్షన్‌లు, ఆగస్టు 4వ తేదీన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద పిల్లలకు ఫీజులు ఇచ్చాం ఏడుమంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం ఇచ్చాం.
ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేశాం.. వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చాం.
ఆడపిల్లలు స్కూలుకు, వ్యాపారాలకోసం వెళ్లడం, దేవాలయాలకు వెళ్లడం, తదితర కార్యక్రమాలకు ఫ్రీ బస్సు ఉపయోగపడుతుంది.
ఎన్నికల్లో ఓట్ల కోసం స్త్రీ శక్తి కాదు... వారు బయటకు రావడం వల్ల ఏపీలో ఆర్థిక విప్లవానికి వీరు మార్గదర్శకులు అవుతారు.
నా తల్లికి పొగచూరిన పొయ్యి నుంచి వచ్చే పొగ వల్ల ఆరోగ్యానికి గురయ్యారు.
ధరలు పెరుగుతున్నాయిని మహిళలు తిరిగి కట్టెల పొయ్యికి వెళ్లకూడదనే మూడు సిలిండర్‌లు దీపం- 2 పథకం కింద ఇచ్చాం.
నేను ఇచ్చే పథకాలు వినియోగించగలిగితే మీ ఆదాయమే ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంటుంది.
ఐటీ రంగంలో భార్యభర్తలు ఉంటే వారిలో 80 శాతం మందికి భార్యలకే ఎక్కువ జీతం ఉంటుందని తేలింది.
ఏపీలో జనాభా తగ్గిపోతుంది... గతంలో జనాభా పెరుగుతుందని 1995 తర్వాత చెప్పాం.. ఇప్పుడు రివర్స్ ప్రమోట్ చేస్తున్నాం.
ఖర్చులు పెరగడంతో చాలామంది పిల్లలను కనడం కూడా మానేస్తున్నారు.
యూరప్ , చైనా, జపాన్లు మన మీద ఆధారపడుతున్నారు... వారికి మిషన్లు ఉన్నాయి. వాటి ఆపరేషన్‌కు మనుషులు మనవద్ద నుంచి వెళ్తున్నారు.. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై సీరియస్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపటి మాదిరిలా లేరు. కఠిన నిర్ణయాలను తీసుకునేందుకు వెనకాడటంలేదు. అది పార్టీ నేతలు కావచ్చు. అధికారులు కావచ్చు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా పనిని బట్టి మాత్రమే చంద్రబాబు నాయుడు వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను వేగంగా అందిపుచ్చుకుని వెళ్లడంతో పాటుగా ముందుగా వెళ్లడమే కాదు సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి వెళ్లగలిగేలా చూడగలగాలి. అలా కాకుండా నామ్ కే వాస్తే చేసిన వారిని ఎంపిక చేసి అవసరమైతే వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచడానికి కూడా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు పట్టుదలలు, పంతాలకు పోవడంతో పాటు కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడం పార్టీకి తలనొప్పిగా తయారయింది. ఎమ్మెల్యేలు కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు కూడా గౌరవం ఇవ్వకుండా సోషల్ మీడియాకు ఎక్కుతుండటంతో పార్టీ పరువు బజారున పడుతుంది. ఇటువంటి వారిని కంటిన్యూ చేస్తే అసలుకే ఎసరు వస్తుందని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే ఆయన ఇప్పుడు మౌనంగా ఉన్నప్పటికీ తలెగరేసి, కాలరెగరేసే నేతలను మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారి వల్ల పార్టీకి జరిగే ప్రయోజనం కంటే నష్టం ఎక్కువని భావించినప్పుడు అంతకు మించిన కార్యాచరణ మరొకటి ఉండదు. సీనియర్ నేతలయిన దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ ఇవ్వకపోయినా వారు పార్టీ లైన్ ను ధిక్కరించడం లేదు. అలాంటిది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ లైన్ ను ధిక్కరించడాన్ని మాత్రం చంద్రబాబు సహించలేకపోతున్నారు. మంత్రుల్లో కూడా కొందరు ఇలాగే వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికే మచ్చ తెచ్చి పెట్టేదిగా ఉంది. రాయలసీమ జిల్లాలు ఇందులో ముందున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఒకింత సీనియర్లకు గౌరవమిస్తూ, పార్టీ నేతలను కలుపుకుపోతున్నా వారు జనంలో కలవలేకపోవడం నష్టాన్ని తెచ్చిపెడుతుండటం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించి పెట్టుకుంటున్నారు. వరసగా తప్పులను లెక్క వేస్తూ అవసరమైన సమయంలో నొక్కేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి ఎమ్మెల్యేలూ ఒళ్లు దగ్గర పెట్టుకోకుంటే.. సీటు చిరిగిపోవడం ఖాయమట. ఓ ముగ్గురు టిడిపి నేతలపై చంద్రబాబు నివేదిక కోరారా? వారిపై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారా? చర్యలకు ఉపక్రమించనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టం అవుతుంది. అటు చంద్రబాబు సైతం చాలామందిని హెచ్చరించారు. అయినా వారి పనితీరులో మార్పు రావడం లేదు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారని ప్రజల్లో ఒక సానుకూలత ఉంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై మాత్రం అందుకు పరిస్థితి విరుద్ధంగా ఉంది. ఈ తరుణంలో నిన్ననే మూడు ఘటనలు జరిగాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ మూడు వార్తలు చెవిలో పడ్డాయి. దీంతో తక్షణం నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నేతల తప్పు అని తేలితే మాత్రం చర్యలకు ఉపక్రమించే అవకాశం కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. చంద్రబాబు సైతం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ తరుణంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నసీర్( గడిచిన కొద్ది రోజులుగా వార్తల్లోకి ఎక్కారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం సాధించి.. ఆ విషయాన్ని బయట పెట్టిందని ఆగ్రహంతో చంపేస్తానంటూ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. బాధిత మహిళ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వీడియోలను సైతం ఆమె సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎమ్మెల్యే పై పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది.

## మరింత మెరుగ్గా.. బీసీ హాస్టళ్ల నిర్వహణ

**అమరావతి :** కార్పొరేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా, సొంతింటిని మరిపించే సౌకర్యాలతో బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల నిర్వహణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిధులు, పరికరాలు అందించడమే కాకుండా మంచి పనితీరు కనబరిచే హాస్టళ్లకు మార్కులు వేయనుంది. అత్యధిక మార్కులు సాధించిన హాస్టళ్ల వార్డెన్లకు బదిలీలు, పదోన్నతల్లో ప్రాముఖ్యతనిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,110 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. వాటిలో 747 ప్రీ మెట్రిక్ హాస్టళ్లు, 363 పోస్టు మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. 660 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో ఉండగా,. మిగిలిన 450 హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. 104 బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లను ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన రూ.76.38 కోట్ల డైట్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. వసతి గృహాల్లో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్.ఆర్.ఎస్.) అటెండెన్స్ విధానాన్ని ప్రవేశ పెట్టి పారదర్శకతకు పెద్దపీట వేసింది. వసతి గృహాల భవనాల్లో మరమ్మతులకు రూ.13.10 కోట్లు మంజూరు చేసింది. డీఎంఎఫ్, సీఎస్ఆర్ ఫండ్స్, ఇతర వనరుల ద్వారా రూ.20 కోట్లకు పైగా జిల్లా కలెక్టర్ల ద్వారా సమీకరించి, వసతి గృహాల్లో మరమ్మతులు, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పించింది. వసతి గృహాలకు అవసరమైన వంట పాత్రలతో పాటు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు రూ.18 కోట్లు అందజేసింది. వసతి గృహ పిల్లలకు సన్నబియ్యంతో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తోంది. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాలో జమచేసింది. క్రీడల్లో ప్రోత్సాహంలో భాగంగా వసతి గృహాల విద్యార్థులకు త్వరలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయనుంది. అన్ని వసతి గృహాల్లోనూ విద్యార్థుల రక్షణ, సౌకర్యార్థం సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టింది. కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తమ నిధులతో తమ నియోజక వర్గాల్లో ఉన్న బీసీ హాస్టళ్లలో అభివృద్ధి పనులు చేపట్టారు. ఎంపీలు బస్తిపాటి నాగరాజు, కలిశెట్టి అప్పలనాయుడు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి కోటి రూపాయల చొప్పున బీసీ హాస్టళ్ల అభివృద్ధికి కేటాయించారు.

## తారక్‌కు టీడీపీ మధ్య.. వైసీపీ...

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యర్థులు చేసిన పని అంటూ ఎమ్మెల్యే ప్రసాద్ మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. అయినా సరే జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తగ్గలేదు. అనంతపురంలో ఎమ్మెల్యే ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం విశేషం.జూనియర్ ఎన్టీఆర్ విషయంలో తెలుగుదేశం పార్టీలోఒక భిన్న అభిప్రాయం ఉంది. మొన్నటి ఎన్నికల ముందు వరకు జూనియర్ ఎన్టీఆర్ పార్టీలోకి వస్తే బాగుంటుందని ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. కానీ జూనియర్ ఎన్టీఆర్ దగ్గరి వారిగా భావించే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ వ్యవహరించిన తీరు.. వారి విషయంలో జూనియర్ ఎన్టీఆర్ నియంత్రించలేకపోవడం.. చంద్రబాబు అరెస్టు సమయంలో స్పందించకపోవడం.. నారా భువనేశ్వరి పై వైసీపీ నేతల వ్యాఖ్యలను సరైన రీతిలో ఖండించకపోవడం.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో సైతం సరైన రీతిలో కామెంట్స్ చేయకపోవడం వంటి కారణాలతో జూనియర్ ఎన్టీఆర్ పై టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన భిన్న అభిప్రాయం ఏర్పడింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత లోకేష్ హవా పెరిగింది. పార్టీతో పాటు ప్రభుత్వంలో ఆయన పట్టు సాధిస్తూ వచ్చారు. అయితే లోకేష్ కు దగ్గర కావాలన్నా ఆలోచనతో ఉన్న నేతలు జూనియర్ ఎన్టీఆర్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. అందులో భాగమే అనంతపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు అంటూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి వెళ్లడం లేదు. సినిమాలపైనే పూర్తిగా ఫోకస్ పెట్టారు. పాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. ఆర్ఆర్ఆర్ సినిమా వచ్చిన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ అమాంతం పెరిగింది. దానిని రక్షించుకునే పనిలో ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్. ఎటువంటి రాజకీయ వేదికలపై కానీ.. ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు కానీ చేయడం లేదు. వివాదాస్పదం అయ్యే వాటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. చాలా రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తన సొంత సోదరి ఎన్నికల్లో పోటీ చేసినా ఎటువంటి ప్రకటన చేయలేదు. అదే సమయంలో ఏపీ ప్రభుత్వ పెద్దల నుంచి సైతం ఎన్టీఆర్ కు ఎటువంటి ఇబ్బందులు లేవు. జూనియర్ ఎన్టీఆర్ తో విభేదాలు లేవని.. మంచి సంబంధాలే ఉన్నాయని లోకేష్ చెబుతుంటారు. చాలా సందర్భాల్లో లోకేష్, జూనియర్ ఎన్టీఆర్ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు చెప్పుకున్న సందర్భాలు కూడా అధికం.అయితే టిడిపి ఎమ్మెల్యే వ్యవహార శైలి అభ్యంతరకరంగా ఉంది. సినిమా ప్రదర్శన విషయంలో ఆయన మాటలు.. తెలుగుదేశం పార్టీ మాటలు గానే ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. తారక్ ఫ్యాన్స్ ఆగ్రహానికి గురవుతున్నారు. సందట్లో సడే మియా అన్నట్టు వైసీపీ నేతలు ఇప్పుడు ఎంట్రీ ఇస్తున్నారు. అరచేతిలో సూర్యుడిని ఆపలేరు అన్నట్టే.. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను అడ్డుకోలేరని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు. అయితే ఇప్పటికే ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముసుగులో వైసీపీ నేతలు ఉన్నారని.. ఇటువంటి సమయంలో టిడిపి ఎమ్మెల్యేలు కూడా సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. లేకుంటే టీడీపీ నాయకత్వానికి, జూనియర్ ఎన్టీఆర్ మధ్య గ్యాప్ పెరగాలని కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుంది. ఇప్పుడు ఆ పార్టీ చేస్తోంది అదే. అయితే ఇది జూనియర్ ఎన్టీఆర్ కు నష్టం జరుగుతుంది. అంతకుమించి తెలుగుదేశం పార్టీకి డ్యామేజ్ జరుగుతుంది. ఇక తేల్చుకోవాల్సింది తెలుగుదేశం పార్టీయే. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## స్టీల్ ప్లాంట్ ప్రవేట్ రణం

### 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన

**విశాఖపట్టణం :** విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది.

## సంపాదకీయం

# భావి భారత్ ఆవిష్కర్త

40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్నవయస్కులైన నేతల్లో ఒకరు. అలాగే ఆయన తాత, నెహ్రూ కుటుంబంలో... జవహర్‌లాల్ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు, ఆయన తల్లి ఇందిరా గాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత నెహ్రూ ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగానూ ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజీవ్ డెహ్రాడూన్ లోని వెల్హామ్ ప్రైమరీ స్కూల్ కు కొన్నిరోజులు వెళ్లాడు. తర్వాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్ కు మారిపోయాడు. అక్కడే ఆయన అనేకమందితో స్నేహపరిచయాలను పెంచు కున్నారు. అప్పుడే తమ్ముడు సంజయ్ గాంధీ కూడా ఆయనతో కలిశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే రాజీవ్ లండన్ లోని చాలా త్వరగా ఇంపీరియల్ కళాశాలకు మారిపోయారు. అక్కడే మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు. రాజీవ్ కు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి పట్టించుకునే వారు కాదు. సైన్సు, ఇంజినీరింగ్ కు సంబంధించిన పుస్తకాలే ఎక్కువగా చదివే వారు. ఇంగ్లండ్ నుండి ఇండియాకు తిరిగి వచ్చాక ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకుని, వెంటనే దేశీయ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. రాజీవ్ ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయం లోనే ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ లేడీ సోనియాతో ఆయనకు పరిచయమై, ప్రేమగా మారి, 1968లో అక్కడే వివాహం చేసుకున్నారు. తర్వాత ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలిసి వారు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంట్లో నివాసం ఉండేవారు. 1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తన తల్లిని అనేక సవాళ్లు చుట్టుముట్టిన పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లో చేరాల్సిందిగా ఒత్తిడి బాగా పెరిగి, బలవంతంగానే ఉత్తరప్రదేశ్ లోని అమెథీ స్థానానికి పోటీ చేసి, ఉప ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఘన విజయం సాధించారు. 1984లో అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురి కావడంతో రాజీవ్ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతులు స్వీకరించాల్సి వచ్చింది. తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్ సభ ఎన్నికలకు వెళ్ళి ఫలితాల్లో అత్యంత ఘన విజయం సాధించారు. అంతకుముందు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో కంటే రాజీవ్ హయాంలో ఎక్కువ సీట్లను సాధించారు. 508 లోక్ సభ సీట్లకు గాను 401 సీట్లు గెలుచుకున్నారు. ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం విశేషం. రాజీవ్ ప్రధానిగా భావి భారతదేశం ఎలా ఉండాలి అనే యోచించారు. వ్యక్తి తన కులం, పుట్టుక, మతం, రంగు మొదలైన వాటితో సంబంధం లేకుండా అభివృద్ధిని అనుభవించాలని ఆయన కోరుకున్నారు. యువతకు ఓటు హక్కును కల్పించడంలో, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారు. ఎన్నో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. 1984, అక్టోబరు 31 న తల్లి దారుణ హత్యకు గురైన తర్వాత ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధాన మంత్రిగా పని చేశారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ కుంభకోణం ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసింది. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమికి దారితీసింది. 1991మేలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నెలరోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేకచోట్ల 250 సభల్లో మాట్లాడారు. ఆయన మే 20 మధ్యాహ్న సమయములో బయలుదేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నై చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలసి గ్రాండ్ వెస్టన్ ట్రంక్ రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు. కొద్దిసేపట్లోనే రాజీవ్‌గాంధీ మానవ బాంబు పేలుళ్లతో హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయుడైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులైనారు.

# ప్రజాజీవితంలో రేడియో పాత్ర!



రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్గెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్‌గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్‌లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది. ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్‌లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది – సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

# దోమకాటు ప్రజారోగ్యానికి చేటు



దోమలు చాలా చిన్నవి. కీటకాల జాతికి చెందిన దోమలు 3 నుంచి 10 మిమీ వరకు పొడవు కలిగిన ఉంటాయి. చిన్నవే కదా అని చిన్న చూపు చూస్తే కాటు వేసి చేటు తెచ్చి పెడతాయి. దోమ కాటు వల్ల ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రాణాంతక వ్యాధులు కలుగుతున్నాయి. దేమలు పెరగడానికి అనువైన వాతారణం భారత్‌లో ఉండడంతో దోమ కాటు వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా, వానాకాలంలో నీరు నిలువ ఉండడం, పచ్చదనం పెరగడంతో దోమల సంఖ్య పెరగడానికి అనువైన వాతావరణం తోడవడంతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులు సోకడం జరుగుతోంది. పేదరికం, పరిసరాల అపరిశుభ్రత, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా దోమ కాటు సమస్య భారత ప్రజలకు ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్నది. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతుందనే వాస్తవాన్ని బ్రిటీష్ మెడికల్ ఆఫీసర్ డా: రొనాల్డ్ రోస్ అనే శాస్త్రవేత్త 20 ఆగష్టు 1897 రోజు ప్రపంచానికి తెలిపినందున, దాని ప్రాధాన్యానికి గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టు రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ దోమల దినం" లేదా "వరల్డ్ మస్క్విటో డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా సికింద్రాబాదు రెజిమెంట్‌లో వైద్య సేవలు అందిస్తూ, రోనాల్డ రోస్ చేసిన పరిశోధనల్లో దోమల జీవిత చక్రం, దోమ కాటు సంబంధ ప్రయోగాల నిర్వహించి మలేరియా వ్యాధికి కారణం దోమ కాటు మాత్రమే అని రుజువు చేయడం, ప్రపంచానికి 20 ఆగష్టు 1897 రోజున ప్రకటించడం, 1902లో నోబెల్ బహుమతి సహితం పొందడం జరిగింది. దోమల బెడద లేకుండా చూసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రోగులకు వైద్య సేవలు విస్తరించడం, జాగ్రత్తలు సూచించడం లాంటి విషయాలను ప్రచారం చేయడానికి ప్రపంచ దోమల దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. నివాస పరిసరాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం, నిలువ ఉన్న నీటి పాత్రలపై మూతలు పట్టడం, మురికి కాలువల్లో నీటిని ప్రవహించే విధంగా జాగ్రత్త పడడం, నిలువ ఉన్న నీటిలో దోమల గుడ్లను తినగలిగే అంబూచియా లాంటి చేపలు వేయడం, దోమనాశక పెస్టిసైడ్స్ పిచికారి చేయడం, దోమలను తరమడానికి పొగ యంత్రాలను వినియోగించడం, ఇంటిలో దోమ తెరలను వాడడం, దోమలను తరిమే రిపెలెంట్స్‌ను వాడడం, శరీరాన్ని పూర్తిగా వస్త్రాలతో కప్పుకునే విధంగా బట్టలు వేసుకోవడం, రోగ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడా లాంటి ప్రచారాలను కలిగించడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. దోమ కాటు సమస్య పట్టణాలు, పల్లెల్లో సహితం కనిపిస్తున్నది. దోమలు 3,500 ఉపజాతులుగా మానవాళి ఆరోగ్యాలను హరించే ప్రయత్నాలను చేస్తున్నాయి. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రధానమైన ప్రాణాంతక వ్యాధులు పలు రకాల వ్యాధులు కలుగుతాయి. దోమ కాటు వల్ల సోకుతున్న వ్యాధుల రోగ లక్షణాలుగా తల నొప్పి, శరీర నొప్పులు, కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, చర్మ దురద, వాంతులు, తీవ్ర చలి జ్వరాలు, చెమట పట్టడం, అలసట, నీరసం, నాడీ సంబంధ లక్షణాలు కలుగుతాయి. 'మస్క్విటో' అనబడే స్పానిష్ పదానికి "లిటిల్ ఫ్లై (చిన్న ఈగ)" అని అర్థం. తన ఆహారంగా మానవ రక్తాన్ని పీల్చుకునే దోమలు పలు రకాల వ్యాధులను కలిగిస్తున్నాయి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మలేరియా కేసులు 11 పేద దేశాల్లోనే కనిపిస్తున్నాయి. దోమ కాటు వల్ల మిలియన్ల ప్రజలు రోగాలతో బాధ పడడంతో పాటు అనేకులు మరణించడం కూడా గమనిస్తున్నాం. దోమలను మన దరికి రాకుండా చూసుకోవడం, వ్యక్తిగత–పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల వ్యాప్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహనను పెంచుకోవడం, ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, దోమలు పెరగకుండా నిరోధించే చర్యలు చేపట్టడంలో సఫలం అయితే దోమ కాటు వ్యాధి రహిత ప్రపంచం సుసాధ్యం అవుతుంది.


## అతి పెద్ద భూతల జంతువు ఏనుగు

ఇంద్రుడి వాహనంగా ఐరావతమనే ఏనుగు ఉండడం మనకు తెలుసు. గణేషుడి శిరస్సు కూడా గజ రాజుదే. నేటికీ పలు దేవాలయాల్లో ఏనుగులను దేవుళ్ల ఊరేగింపుల్లో వినియోగించడం జరుగుతున్నది. గజ రాజును చూస్తేనే ఏదో తెలియని ప్రశాంతత అనుభవంలోకి వస్తుంది. గజము, హస్తి, కరేణువు, దంతి, మాతంగం, కుంజరం, వారణం, సింధువు అనబడే పలు పేర్లు కూడా ఉన్నాయి. ఆకారంలో పెద్దది, ప్రజాదరణ కలిగినది, ప్రశాంతతను ప్రసాదించేది, నిదానంగా మనుగడ సాగించేది, భూతలంపై ఆకారంలో అతి పెద్దది అయిన ఏనుగు కూడా నేడు మనుగడ సాధించడం ఒక సవాలుగా మారింది. ఏనుగులు గుంపులు గుంపులుగా నివసిస్తాయి. రోజులో అధిక సమయం విశ్రాంతి తీసుకునే ఏనుగులను అధిక ఆహారం తినే జంతువుగానే కాకుండా ఎక్కువ పేడను వేస్తూ ఎరువును అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒర రోజు దాదాపు 600 పౌండ్ల ఆహారం తిరగలిగానో ఏనుగులు రోజుకు 250 పౌండ్ల పేడను వేస్తాయి. ప్రతి రోజు 200 లీటర్ల వరకు నీటిని తాగుతుంది. ఏనుగుల మనుగడను ప్రధాన అవరోధంగా మానవుడు నిలవడం విచారకరం. టూరిజం, వినోదం, దేవాలయాల్లో సేవల రూపంలో ఏనుగుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నాడు నవ్య నరుడు. ప్రతి ఏట అక్రమ వేట రూపంలో వేల ఏనుగులను చంపడం కొనసాగుతున్నది. వీరప్పన్ లాంటి సమూహాలు అక్రమ వేటతో ఏనుగులను చంపి వాటి దంతాలను చీకటి బజారులో అధిన ధనానికి అమ్మడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40,000 నుంచి 50,000 వరకు ఏనుగుల జనాభా ఉన్నట్లు అంచనా. ఏనుగులు మూడు జాతులుగా కనిపిస్తున్నాయి. ఆఫ్రికన్ సవన్న, ఆఫ్రికన్ ఫారెస్ట్, ఏసియన్ అను మూడు రకాల ఏనుగులు ఉన్నాయి. ఏనుగుల ఆవాసమైన అడవులను నరికి వేయడం, ఆహార వనరుల కోసం పోరాటం, రాజకీయ అస్థిరత, అక్రమ వేట, సాదు జంతువులుగా వాచి స్వేచ్ఛను హరించడం, మానవుడు – ఏనుగు మధ్య సంఘర్షణ లాఒమటి కారణాలతో గజరాజుల జనాభా క్రమంగా తరుగుతోంది. క్రమంగా ఏనుగుల జనాభా తగ్గుతూ అంతరించే జంతువుల జాబితాలోకి చేరనున్న గజరాజులను కాపాడుకోవడం మన కనీస కర్తవ్యమని నినదించడానికి ప్రతి ఏట 12 ఆగష్టు రోజున "ప్రపంచ ఏనుగు దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఏనుగులు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే జంతువులుగా సామాన్య ప్రజలకు అవగాహన ఏర్పరచడంతో పాటు వాచి రక్షణకు ఏనుగుల అభయారణ్యాలను నిర్వహించడం తక్షణ అవసరంగా తీసుకోవాలి. ప్రపంచ ఏసియన్ జాతి ఏనుగుల జనాభా 60 శాతం (దాదాపు 27,000) వరకు భారత్‌లోనే ఉన్నాయి.

# తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతి







## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తా ఎమ్మెల్యే నెహ్రూ హామీ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ప్రభుత్వం ఉచిత బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికులకు జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్నామని తమ సమస్యలను పరిష్కరించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ను మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధి కల్పించేందుకు కృషి చేయాలని 40 సంవత్సరాలకే పెన్షన్ ఏర్పాటు చేయాలని, చదువుకున్న ఆటో కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని ఇలా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వంతో మీ సమస్యలు మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తానని ముఖ్యంగా చంద్రబాబు ఉచిత బస్సు ప్రకటించినప్పుడే ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నుంచి నియోజకవర్గంలో ఉన్న 1700 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, తోపాటు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి ప్రతి ఆటో డ్రైవర్ కు ఇన్సూరెన్స్ కల్పిస్తామని ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలం, ప్రభుత్వ రుణంతో ఇల్లు నిర్మించుట అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, దేవరపల్లి మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, రాయి సాయి, బద్ది సురేష్, వేములకొండ జోగారావు, పీల మహేష్, గల్లా రాము, య ర్రంశెట్టి మణికంఠ, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబుకి కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారం






**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట మండలంలో జగ్గంపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కు పుత్ర సమానుడిగా పేరుపొందిన జీను మణిబాబు ను ఇటీవల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పై జగ్గంపేట మండలం ప్రజలు, టిడిపి శ్రేణులు, ఆయన స్నేహితులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ప్రతిరోజు ఏదో గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మంగళవారం జగ్గంపేట నియోజవర్గ కమ్మ సంఘం ఆధ్వర్యంలో మణి బాబుకి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూమండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ కూటమి ప్రభుత్వం విజయం సాధించేందుకు అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. నాకు శు భాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కురుకూరి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఈర్పిన శ్రీను, బొడ్డు గణేష్ రావు, సాయిరాం శ్రీను, కందుల వీరబాబు, కందుల ప్రకాష్, గంగరాజు, దాసరి శ్రీనివాస్, కందుల దుర్గాప్రసాద్, కందుల బుల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో టీ మూర్తి బాబుకి సత్కారం.

## డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబుని,బదిలీపై వెళ్లిన పంచాయితీ కార్యాలయం సిబ్బందికి సత్కారం చేసిన, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పాలా శారద శ్రీనివాస్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వివి శ్రీహరి రాజు.

**పాలకొల్లు ఆగస్టు 19 ప్రజాజ్యోతి ప్రతినిధి :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల ఆగస్టు 15వ తారీఖున పాలకొల్లు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను తాళ్ల మూర్తి బాబుకి ఉత్తమ సేవా అవార్డు లభించింది. కాగా ఈ అవార్డును కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై భారి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ,పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడా నాగరాణి చేతుల మీదగా తాళ్ల మూర్తి బాబుకి అందజేశారు. డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబుకి ఉత్తమ సేవా అవార్డు లభించడం పట్ల పూలపల్లి గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి,తన ఆనందాన్ని వ్యక్తం చేసి గ్రామ టిడిపి అధ్యక్షులు వి.వి. శ్రీహరిరాజుతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబుకి దుస్సాలుగా కప్పి, పూలమాలలు వేసి, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానం చేశారు.అలాగే పూలపల్లి గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవా అవార్డును అందుకున్న కడితి రామారావుని కూడా సన్మానించారు.ఇదే కార్యక్రమంలో భాగంగా గడిచిన ఐదు సంవత్సరాలు పూలపల్లి గ్రామపంచాయతీలో ఉత్తమ సేవలను అందించి బదిలీపై వేరొక గ్రామానికి ఉద్యోగ బాధ్యతల నిర్వహణ నిమిత్తం వెళ్లిన సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ శంకర్, హార్టికల్చర్ అసిస్టెంట్ అంబికా,మహిళా పోలీసు వరలక్ష్మి, ఏఎన్ఎం విజయ ఝాన్సీలకు వారు చేసిన సేవలను గుర్తించి పూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం తరపున జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు, పూలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పాల శారద శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు వివి శ్రీహరి రాజు,సంయుక్తంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డిప్యూటీ ఎంపీడీవో టీ మూర్తి బాబు మాట్లాడుతూ మండల డిప్యూటీ ఎంపీడీవో గా తాను అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం గుర్తించి తనకు ఉత్తమ సేవ అవార్డును అందించడం తనకు ఎంతో ఆనందం కలిగించడంతో పాటు తన వృత్తిపట్ల మరింత బాధ్యతను గుర్తు చేసిందని



తెలియజేశారు, అలాగే భారీ నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులమీదుగా అవార్డుని అందుకోవడం తనకెంతో సంతోషాన్ని కలిగించడం చెప్పలేని ఒక మధురానుభూతి అయితే, మరల నన్ను ప్రేమించి నేను అవార్డు పొందినందుకు నాకు సత్కారం చేసిన పాల శారద శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వివి. శ్రీహరిరాజు చేసిన ఈ సన్మానం జన్మలో నేను ఎప్పుడూ మర్చిపోలేనని అందుకు వారికి తన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలియజేశారు. ఈ సన్మానం చేసిన వారిలో పార్టీ నాయకులు ఉబ్బిడి స్వామి, చాంద్ రాజు ,లక్ష్మణ్ గోనెడి రామకృష్ణ,కేత ఝాన్సీ, కొమ్ముల మురళీకృష్ణ, జనసేన నాయకులు రఘు,వీర మహిళ లలిత, తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చెయ్యాలి.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. ఆగష్టు 19.** వయో వృద్ధులు వారి శేషజీవితం గౌరవంగా గడపటానికి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలు అమలు చెయ్యాలనిసీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం పాలకొల్లు శాఖ కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి ,కోశాధికారి మాఘంబాల కొండలరావు లు కోరారు. సీనియర్స్ సిటిజన్స్ జాతీయ కోరికల దినోత్సవం సందర్భంగా సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ పిలుపును అనుసరించి సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం పాలకొల్లు శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ తహసీల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి ఈ మేరకు తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు , అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ కు ప్రదర్శనగా వెళ్ళి పట్టణ పోలీస్ సి ఐ కు వినతి పత్రం అందచేశారు. సీనియర్స్ సిటిజన్స్ 40 సంవత్సరాలు పాటు సమాజం శ్రేయస్సుకు, కుటుంబ అభివృద్ధి కి పాటు పడ్డారని వార్ధక్యంతో, అనారోగ్యంతో, జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులపైన, ఒంటరిగా ఉన్న వయోవృద్ధుల పై వేదింపులు, దోపిడీలు , మోసాలు హత్యలు సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటిని నివారించడానికి ప్రాణ, మాన,ఆస్తి సంరక్షణ కాపాడతానికి వారి శేషజీవితం గౌరవంగా గడుపుటకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలు అమలు చెయ్యాలని ఆ వినతి పత్రంలో కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వినతి పత్రం పంపించాలని తహసీల్దార్ ను, సి ఐ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్స్ సిటిజన్స్ యర్రంశెట్టి వెంకట రత్నం, కలిదిండి వెంకటపతి వర్మ, దాట్ల రామకృష్ణంరాజు, కారుమూరి లక్ష్మీ నరసింహం,మాడభూషి కృష్ణప్రసాద్, రాయిసూరిబాబు, సలాదిసత్యనారాయణమూర్తి, పుత్సల నాగలింగేశ్వరరావు, ముక్కులక్ష్మీ నరసింహం ,యర్రా అజయ్ కుమార్, నాగరాజు, గెద్దాడ పనీంద్రుడు తదితరులు పాల్గొన్నారు..




## వంకలను తలపిస్తున్న రహదారి



**సిద్ధవటం ఆగస్టు 19** కడప మాచుపల్లి రహదారి,టక్కోలి గ్రామం అతుకుల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల కురుస్తున్న వర్షం కారణంగా రోడ్డుపై వర్షపు నీరు వచ్చి చేరుతున్నాయని దీంతో రోడ్డుపై ఎర్ర మట్టితో రోడ్డంతా బురదగా మారిందని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద అధికంగా వర్షపు నీరు వచ్చి చేరి వంకలను వంకలను తలపిస్తున్నాయని వీటి కారణంగా రహదారి జలమయం కావడం ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ఆర్ అండ్ బి అధికారులు రోడ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు అధ్వానంగా తయారయిందని సంవత్సరాలు గడుస్తున్న కాంట్రాక్టర్లు రోడ్డు వేయలేదని ఉన్న రోడ్డును తొలగించి గుంతల మయం చేశారని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## కడపయపల్లి గ్రామంలో రైతుల భూముల రీసర్వే పై సమావేశం



**సిద్ధవటం ఆగస్టు 19 ప్రజా జ్యోతి** సిద్దవటం మండలంలోని కడ పాయ పల్లె గ్రామం పరిధిలో రైతుల భూముల రీసర్వే ప్రక్రియలో భాగంగా టక్కోలు గ్రామ సచివాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ఆకుల తిరుమల బాబు, ఆర్ఐ నరసింహ ప్రసాద్, డిప్యూటీ సర్వేయర్ సోమశేఖర్, వీఆర్ఓ రజని, విలేజ్ సర్వేయర్ కారుణ్య గార్లు పాల్గొని రైతులకు రీసర్వే విధానం, భూముల సరిహద్దులు, రికార్డుల సరిదిద్దుపై పూర్తి వివరాలు అందించారు. సమావేశంలో మాజీ ఎంపిటీసీ, పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి గారు, జగన్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై రీసర్వే పనులకు తమ మద్దతు తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్ రాజీనామా

**ఆగస్టు19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు రూరల్ వైసీపీలో కార్పొరేటర్ కే దిక్కులేదు విజయ్ కుమార్ రెడ్డి ని నమ్ముకొని పార్టీలోకి వస్తే నట్టేట ముంచారు. కార్పొరేటర్ కే దిక్కు లేకపోతే సామాన్య కార్యకర్తకు ఏం భరోసా ఇస్తారు. .. పార్టీలో ఇమడలేక వైసీపీకి రాజీనామా చేస్తున్నా నాకు కార్పొరేటర్ టిక్కెట్ ఇచ్చి కోటంరెడ్డి సోదరులు నన్ను కార్పొరేటర్ గా గెలిపించారు. 17వ డివిజన్లో స్థానిక పరిస్థితుల వల్ల నేను వైసీపీలోకి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. వైసీపీలోకి వెళ్లిన ఆనం విజయ్ కుమార్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు కనీసం భరోసా ఇవ్వటం లేదు.నెల్లూరు రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం మనుగడ కూడా లేకుండా పోయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండలేక రాజీనామా ప్రకటిస్తున్నా, భవిష్యత్తులో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అవకాశం ఇస్తే వారి ఆధ్వర్యంలో పనిచేస్తా. నాకు కార్పొరేటర్ బిక్ష పెట్టింది కోటంరెడ్డి సోదరులే,కోటంరెడ్డి సోదరులు మంచి మనసు చేసుకొని అవకాశం కల్పిస్తే వారి వెంటే నా పయనం.

## శ్రీ జగత్ చాముండేశ్వరి గుడి నిర్మాణం పై కొండూరు సచివాలయంలో గ్రామసభ.




**ఆగస్టు 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్, ఎంపీడీవో, తహసిల్దార్, సీఐ, తడ, సూళ్లూరుపేట ఎస్సైలు, వార్డు మెంబర్లు.భారీ సంఖ్యలో పాల్గొన్న కొండూరు గ్రామస్తులు. కొండూరు గ్రామంలో ఏ దేవత గుడి మాకు వద్దు మా గ్రామ దేవత కొండూరమ్మ తల్లె చాలు. ముక్తకంఠంతో శ్రీ జగత్ చాముండేశ్వరి గుడి వద్దని ఖండించిన కొండూరు గ్రామస్తులు. కొండూరు పంచాయతీలోని 10 వార్డు నెంబర్ లలో 9 వార్డు మెంబర్ సభ్యులు ముక్తకంఠంతో జగత్ చాముండేశ్వరి గుడి వద్దని ఖండించారు. వార్డు మెంబర్లు మైన మా వద్ద స్ట్రీట్ లైట్లుకు, రోడ్లు వేసేందుకు సంతకాలు తీసుకున్నారని వార్డు మెంబర్లు తెలిపారు. శ్రీ జగత్ సముండేశ్వరి గుడిని తక్షణమే తొలగించేందుకు తీర్మానించినట్లయితే మేము ఎక్కడైనా సంతకాలు పెడతామని వార్డు మెంబర్లు తెలియజేశారు. వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు ముక్తకంఠంతో ఖండించిన విధానాన్ని పంచాయితీ తీర్మానం చేసి త్వరలో శ్రీ జగత్ చాముండేశ్వరి గుడి విషయంలో తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

## గోపాలపురం వద్ద మహేంద్ర తనయ క్యాజువే లో వరద ఉధృతిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్..




**పాతపట్నం ఆగస్టు 19 ప్రజా జ్యోతి న్యూస్** మహేంద్ర తనయ క్యాజు వే కు దగ్గరలో ఉన్న రెండు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు మరియు తాసిల్దార్ ప్రసాదరావు కోరారు. వరద తగ్గిన తర్వాత ప్రజలు క్యాజు వే ద్వారా రాకపోకలు సాగించవచ్చని చెప్పారు. మండలంలో మరెక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగలేదని చెప్పారు. మండల సిబ్బంది అందరూ అక్రమంగా అప్రమత్తంగా ఉన్నారని చెప్పారు. సచివాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి 24 గంటలు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో మరియు ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసు కుంటున్నట్లు చెప్పారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం



**బద్వేల్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప నగరం మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కడప నగర ఆధ్వర్యంలో మంగళవారం కడప ఎమ్మార్వో ఎంవిఎస్ నారాయణరెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ కడప నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కడప నగరంలో చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు లు దోచుకుంటున్నారని అదేవిధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా గల్లీకి ఒకటి విద్యాసంస్థలు ఏర్పరచుకొని విద్యార్థుల తల్లిదండ్రులను రక్తం పీడించేలాగా వేల లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఇవన్నీ తెలిసి కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశాలు పెంచాలన్నారు ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందన్నారు. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. అదే విధంగా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డులు విద్యార్థి సంఘాలను పాఠశాలల ఆవరణంలోనికి రాకూడదు అంటూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. విద్యాహక్కులకు విరుద్ధమైన ఉత్తర్వులను రద్దు చేయాలని, విద్యార్థుల హక్కులకు నష్టం కలిగే విధంగా ఉన్నాయనీ, కావున ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా పరిష్కరించాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్న, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో త్వరితగతిన ఎరువులు సరఫరా అవ్వాలి

ఢిల్లీ పర్యటనలో రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను వేగవంతంగా అందచేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి నారా లోకేష్

రైతులు ఆందోళన చెందొద్దని, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు,

**శ్రీకాకుళం ఆగస్ట్ 18 ప్రజా జ్యోతి న్యూస్..** ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నా కూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సామున్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉందని, వాటిలో (యూరియా 6.22 లక్షల మెట్రిక్ న్నులు, డి.ఏ.పి- 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి- 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు 6.30 లక్షల మెట్రిక్ టన్నులు) అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్ట్రానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభ నిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైతే రైతులు ఇబ్బందులు పడుతున్నారో వెంటనే గుర్తించి ఆయా ప్రాంతాలకు మార్క్ ఫెడ్ గోదాములలో నిల్వలు ఉన్నటువంటి ఎరువులను త్వరితగతిన జిల్లాలలోని సహకార సంస్థలకు పంపాలని ఆదేశించారు. ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరలకు యూరియాను, డీఏపీని అమ్ముకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి రావల్సిన పెండింగ్ ఎరువుల విషయంపై కేంద్ర మంత్రి నడ్డాను వేగంగా ఎరువులను అందచేయాలని కోరారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు , కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్





టన్నులు, గంగవరం పోర్ట్ కు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వేగవంతంగా జిల్లాలకు యూరియా అందేలా చర్యలు తీసకుంటామని, 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా అందుబాటులో ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కావాలని యూరియా కొరత సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ జేడీ కృపదాస్, మార్క్ ఫెడ్ జీఎం శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలి

సిపిఐ రాష్ట్ర మహాసభ పోస్టర్ విడుదల విడుదల

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి వ్యవసాయం ప్రోత్సహించాలి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కిలెనిన్ బాబు డిమాండ్ చేశారు

**(ప్రజా జ్యోతి న్యూస్) క్రిష్ణగిరి ఆగస్టు 19** మంగళవారం నాడు స్థానిక ఎండిఓ ఆఫీస్ భవన్ నందు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు క్రిష్ణగిరి మండల సిపిఐ కార్యదర్శి జె రవి మోహన్, మండల సిపిఐ నాయకులు ఖలీల్ బాషా కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శ నక్కి లెనిన్ బాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23వ తేదీన వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు సభాధ్యక్షులు కే రామకృష్ణ, ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ,జెవి సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు. హంద్రీనీవా కాలువ మన జిల్లాలో ఉన్నప్పటికీ సాగునీటికి నీరు అందడం లేదని , కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి అన్ని చెరువు నీరు నింపడంతోపాటు పిల్లకాలవల ద్వారా సాగునీటికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు, నూతన పరిశ్రమలు, వెనుక ఉన్న ప్రాంతాల రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ , రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ, రైతాంగ కార్మిక మహిళ సమస్యలపై చర్చించి భవిష్య ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రైవేటీకరణ ప్రోత్సహించడం, రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రాజధాని నిర్మాణం,పోలవరం ప్రాజెక్టులపై ఉన్నటువంటి శ్రద్ధ వెనుక ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేయడం జిల్లా ప్రజలు మోసం చేయడమనే రాష్ట్ర మహాసభల అనంతరం కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులు పరిశ్రమల స్థాపన కోసం ఉద్యమాలను ఉధృతం



చేస్తామని హెచ్చరించారు. అర్హత కలిగిన వారందరి కి పింఛన్లు ఇవ్వాలి కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన వాళు కూడా పింఛన్లు తీసివేస్తూ అన్యాయం జరుగుతుందని దీనికి ఉదాహరణ క్రిష్ణగిరి మండలం సుమారు 150 మంది వికలాంగులకు పింఛన్లు తొలగించడానికి తీవ్రంగా తప్పుపట్టారు. అర్హత కలిగిన వారందరూ కూడా సెప్టెంబర్ నెల పింఛన్లు ఆపకుండగా కొనసాగించాలని లేనిపక్షంలో యుద్ధం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం నాడు చాలామంది అర్హత కలిగిన దరఖాస్తులు ఎంపీడీవో కార్యానికి రావడం ఎచ్చరగుడి కురువ మాధవి పుట్టుకతో వికలాంగురాలు అయిన తొలగించడం బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జె రవి మోహన్ సిపిఐ మండల కార్యదర్శి కృష్ణగిరి మధు ,చందు తదితరులు పాల్గొన్నారు

# జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

సాంఘిక సంక్షేమ హాస్టల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**గుంతకల్లు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** ఫీజు రీయింబర్స్ మెంట్ నిలిపివేస్తూ విడుదల చేసిన జీవో 77 ను రద్దు చేయకుండా,డిగ్రీ ప్రవేశాల అడ్మిషన్లు ప్రారంభించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఖబర్దార్ ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా డిగ్రీ విద్యార్థులకు ఇంకా అడ్మిషన్లు ప్రారంభం కాలేదన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు వారాల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెడికల్ క్యాంపుకు నిర్వహించి, అనారోగ్యం పాలు కాకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా 77 వ జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్న జీవోపై విద్యాశాఖ మంత్రి మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. ఈ సమస్యలపై ఈనెల 20వ తారీకు జిల్లా కలెక్టర్ ముట్టి డిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ పట్టణ నాయకులు కిషోర్, సమీర్ ,సాయి, జాక్, చందు,



చరణ్, మురళి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న...

పోలవరం ప్రాజెక్ట్ ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 19** పోలవరం మండలం పోలవరం ప్రాజెక్టు ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోలవరం మండలం గోదావరి నిలయం వృద్ధాశ్రమంలో లోని వృధులతో విజయ్ కుమార్, ఆయన భార్య సుధారాణి తో కలిసి పుట్టినరోజు కేక్ ను వృద్ధుల మధ్య కట్ చేసారు.వృద్ధులకు కేకును పంచిపెట్టారు. ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ స్వయంగా వృద్ధులకు భోజనాలు వడ్డించారు. ఆయన మాట్లాడుతూ... వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం మనస్సుకు ఎంతో తృప్తి నిచ్చిందని పోలవరం ప్రాజెక్టు ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాడు వాలీబాల్ పోటీలలో గెలుపొందిన వారికి ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భార్య సుధారాణి, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ ప్రిన్సిపాల్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైసీపీ నాయకులు..



ఆమదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవి కుమార్ వేధింపుల కారణంగా ఆత్మహత్యా యత్నం చేసి, శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొందూరు కేజీబీవీ ప్రిన్సిపాల్, దళిత మహిళ రేజేటి సౌమ్యను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు కుంబా రవిబాబు, నర్తు రామారావు,పేరాడ తిలక్, పలు నియోజక వర్గాల సమన్వయకర్తలు, జిల్లా నాయకులుతో కలిసి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు సౌమ్యకు వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పాతపట్నంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.



**పాతపట్నం ఆగస్టు 19 ప్రజాజ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటో అండ్ వీడియోగ్రఫీ నియోజకవర్గం సంఘం ( పి.ఎన్.పీ.వీ.డబ్ల్యూ.ఏ )అధ్యక్షుడు తూలుగు భుజంగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఫోటోగ్రఫీ కనుగున్న డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ని కనుగునేందుకు డాగ్యూరే చేసిన కృషిని వివరించారు. అతని వల్లే మనం ఫోటోగ్రఫీ పై ఆధారపడి జీవిస్తున్నామని ఈ రోజు నిర్వహిస్తున్న ఫోటోగ్రఫీ దినోత్సవం ఫోటోగ్రాఫర్ లకు పండగ దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ సంఘ అధ్యక్షుడు తూలుగు భుజంగరావు తో పాటు రాము ఫోటో స్టూడియో,కస్తూరి ఫోటో స్టూడియో, సునీత ఫోటో స్టూడియో,వెంకట్ ఫోటోగ్రఫీ, మధు డిజిటల్,శంకర్ డిజిటల్స్,సాయి డిజిటల్ స్టూడియో తదితరులు పాల్గున్నారు.

# రాష్ట్ర బిజెపి అధ్యక్ష హెూదాలో శ్రీకాకుళం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న పి.వి.ఎన్ మాధవ్ కు ఘన స్వాగతం పలికేందుకు బిజెపి శ్రేణులు సిద్ధం..

సిరిపురం తేజేశ్వరరావు..



**పాతపట్నం ఆగస్టు 19 ప్రజా జ్యోతి న్యూస్** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.వి.ఎన్. మాధవ్ "సారథ్యం" కార్యక్రమం లో భాగంగా తొలిసారి శ్రీకాకుళం జిల్లాకు విచ్చేయుచున్నారు. ఈ చారిత్రక సందర్భంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు, ఆయన సందేశాన్ని స్వీకరించేందుకు 20-08-2025 బుధవారం ఉదయం 9:30 గంటలకు శ్రీకాకుళం 7 రోడ్ జంక్షన్ వద్దకు ప్రతి ఒక్క కార్యకర్త తప్పనిసరిగా హాజరుకావాలని ఆహ్వానిస్తున్నాము. తరువాత, మధ్యాహ్నం 11:00 గంటలకు హెూటల్ సన్‌రైజ్ లో నిర్వహించబడే కార్యకర్తల విస్తృత సమావేశంలో మనమంతా పాల్గొనాలి. ఈ సమావేశం ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణపై మన రాష్ట్ర అధ్యక్షుల సూచనలు పొందే అద్భుతమైన అవకాశం మనకు లభిస్తోంది.పార్టీ బలోపేతానికి, కొత్త నాయకత్వానికి మద్దతుగా శ్రీకాకుళం జిల్లా లోని అందరు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మనసారా కోరుతున్నాము. ముఖ్యంగా ప్రతి మండల అధ్యక్షులు, తమ మండలంలో ఉన్న బీజేపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనడానికి తగిన చర్యలు తీసుకోవాలని.భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తెలియజేశారు...

# అధ్వానంగా మారిన ఓబులాపురం - మిద్దెల ప్రధాన రహదారి



**బద్వేల్ ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి న్యూస్)** కడపజిల్లా బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని ఓబులాపురం – జ్యోతి క్షేత్రం ప్రధాన రహదారి అయిన మిద్దెల నుండి ఓబులాపురం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా అద్వానంగా గుంతల మయంగా మారింది చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం చెరువులు కుంటలను తలపించేలా నీటితో నిండాయి. ఈ రహదారిపై వందలాదిమంది ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగులు రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడమే కష్టతరంగా మారింది. ప్రజలు మోటారు బైకుల్లో,ఆటోలల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడే పరిస్థితి ఏర్పడింది. ఓబుళాపురం –వరికుంట్ల వరకు ప్రధాన రహదారి లో రోడ్డుకు ఇరుపక్కలా కంప చెట్లతో రోడ్లు మొత్తం విస్తరిస్తూ ఉన్నాయి. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు అగుపడక ప్రమాదం జరిగే పరిస్థితి మెండుగా ఉంది. ఈ ప్రధాన రహదారి వెంబడి మండల అధికారులు ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు ఏ ఒక్కరికి కూడా బాధ్యత లేనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు అయినటువంటి కూటమి, వైస్సార్సీపీ కి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఆయా పార్టీల ఇంచార్జ్ లు,మండల నాయకులు ఎంతో మంది ఈ రహదారి వెంబడి జ్యోతి క్షేత్రానికి వెళ్లి వస్తూ ఉంటారు. ఏ ఒక్కరికి కూడా రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న కంపచెట్లను తొలగించాలన్న ఆలోచన కానీ,అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును బాగు చేయాలనే ఉద్దేశం కానీ, ఉన్నట్టు కూడా అనిపించట్లేదు. ప్రతిరోజు ప్రజలు వారి వారి అవసరాల నిమిత్తం పట్టణాలకు వెళ్లి వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లి రావాల్సిన పరిస్థితి. రోడ్డు మొత్తం గుంతలతో వుండి చిన్నపాటి వర్షానికి కూడా రోడ్డు కనపడని పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారిలో గుంత ఎటుపక్క ఉందో, రోడ్డు ఎటుపక్క ఉందో తెలియక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతూనే ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాపాలకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎరువుల సరఫరా మరియు స్టాక్ పొజిషన్ పై తనిఖీ చేసిన... మండల తహసిల్దార్ సాయిరాజు,





## వ్యవసాయ అధికారి కె.రాంబాబు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 19** పోలవరం మండలంలోని ఐదు సొసైటీలకు మండల్ లెవెల్ టీం తహసిల్దార్ బి. సాయిరాజు , మండల వ్యవసాయ అధికారి కే. రాంబాబు, సొసైటీలను ఇన్స్పెక్ట్ చేయడం ఎరువుల సరఫరా మరియు స్టాక్ పొజిషన్ పై తనిఖీ చేయడం జరిగినది. మండలంలోని ఐదు సొసైటీల నందు యూరియా 25 మెట్రిక్ టన్నులు, నానో యూరియా 600 లీటర్లు, డి ఏ పి 18 మెట్రిక్ టన్నులు, సింగిల్ సూపర్ పాస్ పెట్టి 45 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 238 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నవి. కృష్ణారావు పేట సొసైటీ నందు రైతులకు నానో యూరియా ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు పంట నాట్లు వేసిన తదుపరి 25 రోజులు తర్వాత పంటపూత సమయానికి ముందు వరకు నానో యూరియా వాడవలెను. అర లీటర్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాతో సమానం. నానో యూరియా నీటిలో కలిపి స్ప్రేయింగ్ చేయవలెను. దీనివల్ల మొక్క నేరుగా నత్రజని పోషకాన్ని తీసుకుని మొక్క అంతా వ్యాప్తి చెందుతుంది. నానో యూరియా వాడటం వల్ల ఆవిరి రూపంలో నష్టపోయిన నత్రజని అరికట్టవచ్చు.నానో యూరియా వాడటం వల్ల మొక్క త్వరగా పెరుగుతుంది.న్యూట్రియెంట్ ఎఫిషియన్సీ ప్రకారం దాదాపు మనం వినియోగించే మందులు 80 శాతం వరకు మొక్క తీసుకోవడం జరుగుతుంది.పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించదు. పంట దిగుబడి మరియు నాణ్యమైన పంట ఉత్పత్తి సాధించవచ్చు. ఈ కార్యక్రమంలో కృష్ణారావుపేట సొసైటీ ప్రెసిడెంట్ కొణతాల ప్రసాదు, డైరెక్టర్లు మిరియాల. చంటి, ఎదిరేసి. వీర వెంకట సత్యనారాయణ, పాత పట్టిసీమ సొసైటీ ప్రెసిడెంట్ నునకాని రాంబాబు, పన్నూరి. నరసింహారావు, సెక్రటరీ దోనేపూడి. దుర్గాప్రసాద్, అచ్యుతరావు, రైతులు పాల్గొనడం జరిగినది.

# వంశధారను పరిశీలించిన ఎస్.ఈ..





**హిరమండలం ఆగస్టు 19, ప్రజా జ్యోతి న్యూస్** హిరమండలం. మండలంలోని వంశధార గొట్ట బ్యారేజ్ ను వంశధార ఎస్.ఈ మంగళవారం పరిశీలించారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ నం సందర్భంగా కురుస్తున్న వర్షాలకు మహేంద్ర తనయ వంశధార వరద నీరు ఉదృత కావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఆయన పరిశీలించారు. గొట్టా బ్యారేజ్ మురళీకృష్ణ, డి.ఈ.ఈ సరస్వతి లు ప్రస్తుత వరద నీటి , కుడి,ఎడమ కాలువల నీటి ప్రవాహ పరిస్థితి సాగువంటి విషయాలను, సాగు భూమి మండలాలు ఇతర విషయాలను ఆయన ముందు ఉంచారు. అనంతరం వంశధార హిరమండలం డివిజన్ ను ఆయన సందర్శించారు . వంశధార ఈ.ఈ బి.రవీంద్ర,సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఆయన కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును సమీక్షించారు. వంశధార రిజర్వాయర్ కాంట్రాక్టర్ ఎత్తిపోతల పథకం కాంట్రాక్టర్ ప్రతినిధులతో సమావేశ మైనారు. అనంతరం వంశధార రిజర్వాయర్ ను పరిశీలించారు, రిజర్వాయర్ నీటి సామర్థ్యం ప్రస్తుతం జరుగుతున్న పనులు స్పీల్ వే పనులు పరిశీలించారు. రిజర్వాయర్ కాంట్రాక్టర్ ప్రతినిధి శ్రీనివాసరావు సంబంధిత అంశాలను ఆయన ముందు ఉంచారు బిల్లులు పైన ఇతర విషయాలను ఆయనకు తెలియజేశారు ప్రస్తుతం రిజర్వాయర్ 99% పూర్తయిందని అధికారులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్దానం త్రాగునీటి ప్రాజెక్టు ను పరిశీలించారు. వాటి వల్ల త్రాగు నీటి సరఫరా అవుతున్న మండలాలను అధికారులు ఆయన ముందు ఉంచారు . రిజర్వాయర్ వల్ల నాగావళి వంశధార నదుల అనుసంధానం జరుగుతున్న హై లెవెల్ కెనాల్ పనులను కూడా ఆయనకు అధికారులు తెలియజేశారు. అనంతరం కుడి కాలువపై జరుగుతున్న ఎత్తిపోతల పథకం పనులను ఆయన పరిశీలించి ఈ ఎత్తిపోతల పథకం వలన నీటి సరఫరా ఇతర విషయాలను ఎత్తిపోత పథకం పనులు పరిశీలించిన అధికారులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించాలని పనుల స్థితిగతులపై , పనుల వేగవంతానికి చర్యలు చేపట్టేందుకు పర్యవేక్షణ జరిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ లు రామకృష్ణ అనిల్ సాయిరాం కిషోర్ నాగేశ్వరరావు, ఎస్ శ్రీనివాసరావు, ఏఈలు ధనుంజయ, రంజిత్, దిలీప్ కుమార్, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# కర్నూలు సిల్వర్ జూబ్లీ కాలేజ్ నందు సివిల్స్ ఐఏఎస్ అవగాహన సదస్సు కార్యక్రమం

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 19** కర్నూల్ సిల్వర్ జూబ్లీ కాలేజ్ నందు సివిల్స్, ఐఏఎస్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు బాలలత మేడం గారు వైకల్యం టోటల్ క్రిపుల్లుడు అయినప్పటికీ తన వైకల్యాణి కూడా లెక్క చేయకుండా విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్నత చదువులు చదివినటువంటి వ్యక్తుల్లో బాలలత మేడం గారు ఒకరు అలాంటి వ్యక్తి ఈ రోజు కర్నూలుకు వచ్చి కర్నూల్లో ఉన్నటువంటి పేద, నిరుపేద మరియు ఉన్నత చదువుల పైన అవగాహన ఉన్నటువంటి వాళ్లకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించి వారు ఉన్నత చదువుల్లో రాణించేతట్టుగా వారిని ప్రోత్సహించడం విభిన్న ప్రతిభావంతుల సమాజానికి ఇలాంటి వారు ఎంతో స్ఫూర్తి అని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఎల్లప్ప మరియు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే వెంకటేశ్వర్లు ఉద్యోగస్తుల సంఘం ప్రధాన కార్యదర్శి కె కృష్ణుడు ఉపాధ్యక్షుడు రంగస్వామి మరియు సభ్యుడు శ్రీరాములు గారు ఈరోజు వారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి వారికి కర్నూలు వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి వారి యొక్క సామాజిక స్ఫూర్తిని సమాజం మొత్తం కూడా గర్వించదగ్గ ఉందని వారి కృషిని ఈ సమాజం



ఉపయోగించుకొని ఖచ్చితంగా వారి ఇచ్చినటువంటి సలహా సూచనలను వారి భవిష్యత్తుకు బంగారు భవిష్యత్తుగా మలుచుకోవడానికి ఉపయోగించు కుంటారని కోరుకుంటూ సమాజాన్ని మరొక్కసారి విభిన్న ప్రతిభావంతులను చిన్నచూపు చూడకుండా విభిన్న ప్రతిభావంతులు కూడా సమాజంలో అన్ని రంగాల్లో రాణించగలరని విషయాన్ని గ్రహించి వారికి కూడా అన్ని రంగాల్లో అవకాశాలు వచ్చే విధంగా సమాజం కృషి చేయాలని ఈ సందర్భంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలని కోరడం జరిగింది

## పెన్షన్లు కోల్పోయిన దివ్యాంగులకు మండలంలో ఎంపీడీవో మరియు సచివాలయనికి వెళ్లి అప్పీల్ చేసుకోని ఆన్లైన్లో అవకాశం

ఎం శివశంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివ్యాంగుల సాధికారత ఫోరం డి ఈ ఎఫ్ ఏపీ **(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి ఆగస్టు 19** పెన్షన్లు కోల్పోయిన దివ్యాంగులకు మండల స్థాయిలో ఎంపీడీవో మరియు సచివాలయం సిబ్బందికి అర్హులైన వికలత్వంగలవారు అప్పీలు చేసుకోవడానికి ఆన్లైన్లో అవకాశం కల్పించడం జరిగింది. కావున మీరు ఎక్కడికి వెళ్లకుండా మీ సంబంధిత సచివాలయం నందు 1) మీ యొక్క పాత సదరం మరియు కొత్త సదరం ( 40% కన్నా తక్కువ ఉన్న సదరం సర్టిఫికెట్ కూడా ఈ రోజు నుండి సచివాలయం సిబ్బంది ప్రింట్ తీసి ఇస్తున్నారు) 2) పెన్షన్ రిజెక్ట్ నోటీస్ 3) ఆధార్ కార్డు 4)రేషన్ కార్డ్ 5) ఫోటో 6) ఎంపీడీవో దరఖాస్తు ఫారం పై అప్లికేషన్స్ జిరాక్స్ లతో మీ యొక్క పెన్షన్ అప్పీల్ చేసుకుంటే వారికి ఎంపీడీవో ద్వారా మళ్లీ సదరం రీ వెరిఫికేషన్ కోసం నోటీస్ అందడం జరుగుతుంది. ఆ నోటిస్ అందిన తర్వాత తిరిగి సంబంధిత హాస్పిటల్ నందు డాక్టర్ పరీక్షలకు హాజరైతే వైకల్య నిర్ధారణ చేసి మళ్లీ కొత్త సదరం మంజూరు చేయడంతో పాటు, మీ పెన్షన్ కూడా పునరుద్ధరించడం జరుగుతుంది.

## రైతులకు పట్టాదారు పాసు బుక్కులును పంపిణి చేసిన కురుగొండ్ల




**ఆగస్టు 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వెంకటగిరి పట్టణములోని పింజలి వీరయ్య కళ్యాణ మండపం నందు రీ సర్వే జరిగిన భూములు గల రైతులకు పట్టాదారు పాసు బుక్కులును పంపిణీ చేసిన గౌరవనీయులైన శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారు. ఈ కార్యక్రమం లో గారు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, రూరల్, డక్కిలి మండల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, మండల మాజీ వైస్ మండల కమిటీ నాయకులు, యువత, ఐటీడిపి నాయకులు, రైతులు, మహిళా రైతులు, లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి సన్నిధిలో మెగాస్టార్ చిరంజీవి ముందస్తు పుట్టిన రోజు వేడుకలు




**గుంతకల్లు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం మరియు పూల రమణ ఆహ్వానం మేరకు కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి సన్నిధిలో మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్ర మంలో గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన సినీ నటుడు, రాజకీయ వేత్త, మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి పుట్టి నరోజు సందర్భంగా శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక హెూమ, పూజ,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన అభిమానుల తో కలిసి,చిరంజీవి నిండు నూరేళ్లు ఆయువు ఆరోగ్యా లతో సుఖ సంతోషాలతో ఉండాలని,మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు భవాని, గుంతకల్లు పూలరమణ ఆహ్వానంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.చిరంజీవి నిజజీవితం ఎందరికో ఆదర్శమని,అలాంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన వారిని అభినంది స్తున్నాను అని గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి మరియు పవన్ కళ్యాణ్, మెగా ఫ్యామిలీ అభిమానులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్యాంక్ నిధుల అవకతవకలపై రాగోలపల్లి సొసైటీ సీఈవో పై సస్పెన్షన్ వేటు






**తాళ్లపూడి, ఆగస్టు19, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం రాగోల పల్లి సొసైటీన్ సీఈఓ గా విధు లు నిర్వహిస్తున్న కింతాడ. భాస్కరరావు పై గత నెలలో బ్యాంక్ నిధులు గోల్ మాల్ మరియు నకిలీ బంగారం తో రుణాలు లో అవకతవకలు జరిగాయని. దానికి ప్రధాన కారుకుడు సీఈఓ భాస్కరరా వు అని రైతులు ఆరోపించారు దీనిపై అప్పట్లో ఈ విషయంపై డీసీవో ను వివరణ కోరగా 51 ఎంక్వయిరీ వేయడం జరిగిం దని తెలిపారు .తాజాగా భాస్క రరావును సస్పెండ్ చేసినట్లు కొవ్వూరు డివిజనల్ కో అప రేటివ్ ఆఫీసర్ అదేశా లు జారీ చేసారు. ఆయన స్థానంలో ఇంచార్జ్ సీఈఓ గా తాడిపూ డిలో విధులు నిర్వహిస్తున్న బొర్రా. రామచంద్రం ను నియమి స్తూ ఆదేశాలు జారీ చేశారు ప్రస్తుతం ఇంకా 51 ఎంక్వయిరీ జరుగు తుందని పూర్తిగా సమగ్ర విచారణ జరిపి భాస్కరరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని అధికారులు తెలిపా రు. ఈ విషయంపై నూతనంగా నియమింపబడిన సొసైటీఅధ్య క్షులుఅనపర్తి. ప్రసాద్ మాట్లా డుతూ రైతుల యొక్క శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అవ కతవకలపై విచారణ చేసి సొసైటీలో ఉన్న రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులు కోరారు

# ఎమ్మెల్యే కు కూనకు ఘన స్వాగతం

- రవికుమార్ కు స్వాగతం పలికేందుకు విశాఖ ఎయిర్ పోర్టుకు తరలివెళ్లిన ప్రజానీకం - తండోప తండాలుగా కదిలి వెళ్లిన కార్యకర్తలు , నాయకులు - జిల్లా రాక అనంతరం ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం
- లోలుగు కేజీబీవి ప్రిన్సిపాల్ తనపై చేసిన ఆరోపణలు ఖండించిన కూన రవికుమార్
- కుట్రలు పన్నెవారెవ్వరినీ వదిలిపెట్టను - అవినీతిని ప్రశ్నించినందుకే అభాండాలు
- వైసీపీ నేతల డ్రామాలకు అడ్డుకట్ట వేస్తా - నా కుటుంబ జోలికి వస్తే ఎవరిని వదిలి పెట్టేది లేదు
- ఎవరెన్ని కుట్రలు పన్నిన ఎదుర్కునే ధైర్యం నాకుంది - నా కార్యకర్తలు,నా ప్రజలే నా ధైర్యం








**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** యుఎస్ఏ బోస్టన్ నగరంలో జరిగిన ప్రతిష్ఠాత్మక 50 వ ఎన్.సి. ఎస్.ఎల్ సదస్సు లో పాల్గొన్న ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ నియోజకవర్గానికి విచ్చేసిన నేపధ్యంలో కార్యకర్తలు , నాయకులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. విశాఖ ఎయిర్ పోర్టుకు తండోప తండాలుగా తరలివెళ్లి పూల మాలలు వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన అనంతరం ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో నాయకులు ,కార్యకర్తల సమక్షంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. పొందూరు మండల కేజీబీవి ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య ఆయనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆమె చేసిన అవినీతిని ప్రశ్నించినందుకు లేనిపోని అభాండాలు వేయడం సరికాదన్నారు. కుట్రలు పన్ని నా వ్యక్తిత్వాన్ని కించపరచడానికి చూసిన ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. నేనేంటో నా వ్యక్తిత్వం ఏంటో ప్రజలకు తెలుసునన్నారు. తనపై తప్పుడు ఆరోపణలతో డ్రామాలు ఆడుతున్న ప్రతిఒక్కరికీ అడ్డుకట్ట వేస్తానన్నారు. ఒక శాసన సభ్యునిగా తన పరిధిలో ఉన్న వివిధ శాఖల సిబ్బందితో సమీక్షించడం వీడియో ఆడియో ,జూమ్ కాల్స్ వంటివి నిర్వహించడం విధి నిర్వహణ లో భాగమేనన్నారు.అవినీతిని ప్రశ్నించినందుకే లైంగిక వేధింపులకు పాల్పడ్డానని ఆరోపణలు చేయడం ఆమె స్వభావం ఏమిటో తెలుస్తుందన్నారు. ప్రిన్సిపాల్ తో పాటు మరికొందరు ఉపాధ్యాయులతో కలిసి వీడియో కాల్ లో మాట్లాడితే దానిని వక్రీకరిస్తూ సౌమ్య ఉద్దేశ్యపూ ర్వకంగా చేసిన ఆరోపణలకు వైకాపా నాయకులు వత్తాసుపలికి కుట్రలకు పాల్పడటం సబబు కాదన్నారు.విద్యార్థుల వద్ద నుండి అడ్మిషన్లకు డబ్బులు వసూలు చేయడం విద్యార్థులకు అందజేయవలసిన నిత్యవసర వస్తువులను దారి మళ్లించడం , మెగా టీచర్ పేరెంట్స్ మీటింగ్ లో అనధికరంగా నగదు వసూలు చేయడం వంటి అంశాలపై తల్లిదండ్రుల నుండి పిర్యాదులు వచ్చాయన్నారు. ఆ విషయాలపై అధికారులతో విచారణ జరిపించి అవినీతిని ప్రశ్నించినందుకే వైసిపి నాయకులతో కలిసి తన వ్యక్తిత్వాన్ని కించపరచడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలంటే ఎంతో గౌరవంగా చూసే వ్యక్తిత్వం నాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సాధారణమైన విషయమని , ప్రిన్సిపాల్ సౌమ్యకి బదిలీ కాగానే వేరెవరినీ స్థానంలో జాయిన్ అవ్వకుండా ఫోన్ కాల్ చేసి బెదిరించిన ఆడియో రికార్డులు ఉన్నాయన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఎవరినీ వదిలి పెట్టనని స్పష్టం చేశారు. నియోజకవర్గ సమన్వయ కర్త హెూదాకు అర్హత లేని వైసిపి నేత నేడు నా కుటుంబ ప్రస్తావన తీసుకువస్తూ లేనిపోని అవాస్తవాలు మాట్లాడుతున్నారని ,ఇదే ప్రస్తావన మరలా తీసుకువస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన ధైర్యం గా ఎదుర్కునే సత్తా ,ప్రజల అండ నాకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ తమ్మినేని గీత , మాజీ ఎమ్మెల్సీ పీరిగట్ల విశ్వప్రసాద్ , జిల్లా డి.సి.సి.బి చైర్మన్ సూర్యం , మొదలవలస రమేష్ , పొందూరు మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ , పొందూరు మండల పార్టీ అధ్యక్షులు చిగిల పల్లి రామ్మోహన్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ,పి. ఏ .సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ ,చింతాడ వాసుదేవ రావు , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే కూటమి ధ్యేయం

- ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చే దిశగా చర్యలు
- జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు






**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం పంచాయతీ లో మొదటి భాగముగా సీతం పేట గ్రామంలో జలజీవన్ మిషన్ పనులను ప్రారంభించారు.వీటితో పాటు బండి పాలెం గ్రామంలో జీవనానికి ఆధారమైన మంచినీటి ట్యాంకు పైప్ లైన్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి చంద్రబాబు ఎల్లవేళలా ముందంజలో ఉంటారని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పరితపించే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఎటువంటి రాజకీయ కక్ష సాధింపులు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందించిన ఘనత కూటమి ప్రభుత్వం దేనని పేర్కొన్నారు.ప్రతీ ఇంటికి ప్రతీ ఆడబిడ్డకు కష్టం లేకుండా మంచినీరు సరఫరా చేస్తానని స్థానిక ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు (ఎన్.ఈ.ఆర్ ),ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు ఆ హామీ ల మేరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జె.ఈ సెక్రటరీ , జీవన్ కుమార్ సచివాలయం సిబ్బంది వీఆర్వో జగదీష్ ,వాల్ రమణ గొర్లె హరి ఎంపీటీసీ మాజీ గొర్లె జనార్ధన్ ,కాంట్రాక్టర్ అన్నమ నాయుడు ,వార్డు నెంబర్ పెంటయ్య , పి చంటి ,రమణ ,మహిళలు యువత ,యూత్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్తభారత్ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి:

డాక్టర్ రఘునందన్, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య






**గుంతకల్లు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** భారత్ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డాక్టర్ టి. రఘునందన్, ఎస్ కే పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎస్కేపి ప్రభుత్వం డిగ్రీ కళాశాల (అటానమస్) లో కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్,జువాలజీ డిపార్ట్మెంట్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్అభియాన్ కార్యక్రమము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుంతకల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లోనీ పీహెచ్సీ లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ టి. రఘునందన్ విచ్చేశారు. కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ టీబీ అనేది కొన్ని వందల సంవత్స రాల క్రితం పుట్టిన జబ్బు అని ఇది బ్యాక్టీరియా వల్ల వస్తుంద ని అన్నారు.చాలామంది ఈ జబ్బు వల్ల ప్రాణాలుకోల్పో యారని అన్నారు.ఈవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథి డాక్టర్ టి రఘునందన్ మాట్లాడుతూ టీబీ యొక్క పుట్టుక,అది వ్యాపించే విధానము,దానివ ల్ల కలిగేటువంటి అనర్థాలు, టిబి వ్యాధి యొక్క పరీక్షలు, టీబీ రాకుండాతీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించా రు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ జమీల బిబి,కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ,ఎన్ఎస్ఎస్ అధికారి నీలం నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా డి పి ఆర్ ఓ కార్యాలయంలో ప్రపంచ ఫోటో గ్రాఫి దినోత్సవం

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 19** కర్నూలు జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డి పి ఆర్ ఓ కార్యాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా సమాచార శాఖ డిడి కే జయమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు కెమెరా కనిపెట్టిన లూయిస్ డాగురె చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1839లో ఆగస్టు 19న లూయిస్ డాగురె అనే వ్యక్తి కెమెరాను కనుగొన్నారని, దానికి గుర్తుగా ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు చిత్రమనేది చాలా అందమైన అనుభూతి ఇస్తుందని చాలా జ్ఞాపకాలు నెమరు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందని అన్నారు ఏదైనా ఫోటో చూస్తే చిన్ననాటి అనుభూతులు జీవితం ఎంత అందంగా గడిచిందో గుర్తు చేసుకుంటామని పేర్కొన్నారు ఫోటో లేనిది జీవితమే లేదు ఏ సందర్భం అయినా ఫోటో లేనిది జరగదని అంతటి ప్రాముఖ్యత ఫోటోకు ఉంటుందని తెలిపారు ముఖ్యంగా జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు ప్రైవేటు కార్యక్రమాలు రాజకీయ కార్యక్రమాలు పండుగలు ఉత్సవాలు ఫోటోలు లేనిది జరగవని చెప్పారు జీవితంలో ఫోటో ఒక ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తుందని దినపత్రికల్లో వార్తకు ఫోటో ఉంటేనే ప్రాముఖ్యత ఉంటుందన్నారు ఫోటో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనది అన్నారు ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు ఫోటో జర్నలిస్టులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు ట్రెజరర్ రాము సీనియర్ ఫోటోగ్రాఫర్లు కుమార్ కరణ్ మధు పాల్గొన్నారు



## ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

:డాక్టర్ ఎం. నవ్య జీవన్



**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు -19 :** పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధి నిరోధక ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వైద్యులు డాక్టర్ ఎం నవ్య జీవన్ తెలిపారు. వారంలో ప్రతి బుధవారం, శనివారం జరిగే టీకా వేయించుకోని వారికి అన్ని స్కూల్స్, కాలేజీలలో 18వ నుండి 23వ తేదీ వరకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 5 నుండి7 సంవత్సరముల పిల్లలకు డి. పి.టి బూస్టర్ డోసు.10, 16 సంవత్సరములు పూర్తయిన పిల్లలకు టి. డి వ్యాక్సిన్ వేయించుకోవాలని. ఈ కార్యక్రమనకు అన్ని ఏర్పాట్లు చేసామని. వ్యాక్సిన్ సిద్ధంగా ఉన్నదని .విద్యాశాఖ. పంచాయతీరాజ్ శాఖ. అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డాక్టర్ నవ్య జీవన్ తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు వ్యాక్సిన్ ప్రాముఖ్యత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్. పి. ఎలిజిబెత్. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. ఏ ఎన్ ఎం లు. ఎం ఎల్ హెచ్ పి లు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్త వహించాలి

డి ఎం అండ్ హెచ్ ఓ




**తాళ్లపూడి, ఆగస్టు19, ప్రజాజ్యోతి న్యూస్** ప్రస్తుతం వర్షాలు అధికమవ డంతో అంటువ్యాధులు, జ్వరాలు బారిన పడకుండా ప్రజలంతా జాగ్రత్తలు తీసు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ) కె. వెంకటేశ్వరరావు అన్నారు ప్రక్కిలంక ఏటిగట్టు సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి డాక్టర్లకు మరియు వైద్య సిబ్బందికి పలు సూచన లు చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకా లంలో అంటు వ్యాధు లు ప్రబల కుండా తాళ్లపూడి మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వెల్లడించారు. కాలమానం బట్టి జ్వరాలు, జలుబు, దగ్గు మొదలగు వైరల్ ఫివర్ లు వచ్చే అవకా శం ఉందని కావున ప్రజలు కంగారు పడనవసరం లేదని ఆసుపత్రిలలో ప్రజలకు కావల సిన మందులు, వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. రోగుల కు రక్త పరీక్షలు కూడా నిర్వ హించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక గుప్తా మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

## వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

ఎస్సై టి.రామకృష్ణ



**తాళ్లపూడి,ఆగస్టు19,ప్రజాజ్యోతి న్యూస్** ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు తాళ్లపూడి మెయిన్ రోడ్డు లో వాహనాలు ఆపి రికా ర్డులనుపరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే త్రిబుల్ రైడ్ చేయకూ డదని అన్నారు. అంతేకా కుండా గతంలో కంటే ప్రస్తుతం జరిమానాలు పెరిగాయని వాటిని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ చేసేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు ప్రతి వాహనదారుడు వాహనా నికి తప్పకుండా రిజిస్ట్రేషన్ నెంబర్ బోర్డులు కలిగి, వాహన రికార్డ్ కలిగి ఉండాలని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చే యడం జరుగుతుందిఅన్నారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ సురేష్ ఉన్నారు

## ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**తాళ్లపూడి, ఆగస్టు 19, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లో ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విన్ మాండ్ డాగురే చిత్రపటానికి తాళ్లపూడి మండల అధ్యక్షులు పసలపూడి. ఆశీర్వాదం పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈసందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ కెమెరా వలన నేడు ప్రపంచం లో ఎంతోమంది కి ఫోటోగ్రాఫ ర్స్ గా వీడియో గ్రాఫర్లుగా జీవనోపాధి కలిగిందని తెలియజేశారు . అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు మండలంలో గల ఫోటో గ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ సభ్యులకు ప్రమాద సమయంలో తాళ్లపూ డి మండల యూనియన్ ద్వారా తగిన సహాయం చేస్తూ ఆదుకోవాలని ఈ సందర్భంగా వీడియో గ్రాఫర్ సభ్యులం దరకు తెలియజేశారు ఈ కార్యక్రమానికి సెక్రటరీ పోతుల. గిరీష్,వైస్ ప్రెసిడెంట్ శ్రీను, హరికృష్ణ, సతీష్,సుధీర్,చెన్నా రెడ్డి, మరియు తాళ్లపూడి మండలం ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ సోనియా గాంధీ కాలనీ నందు పార్కు స్థలమును అభివృద్ధి పరచాలని అసిస్టెంట్ కమిషనర్ కు వినతి



**గుంతకల్లు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వెనుక ఉన్నటువంటి శ్రీ సోనియా గాంధీ కాలనీ నందు పార్క్ స్థలమును అభివృద్ధి పరచవలసిందిగా అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి కి మంగళవారం కాలనీ ప్రజలు వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సోనియా గాంధీ కాలనీ ప్రజల మైన మేము మా కాలనీ లో పార్క్ కొరకు వదిలిన స్థలాన్ని అభివృద్ధీ చేయాలని,మా కాలనీలో సుమారు 2 ఎకరాల స్థలం పార్క్ కోసం కేటాయిం చబడి ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఆ ప్రదేశం నిరుపయోగంగా ఉండటంతో కాలనీలో నివసించే పిల్లలు, పెద్దలు, వృద్ధులు వినియోగించుకోలేక పోతున్నారు. అందువల్ల దానిని శ్రద్ధగా అందరికీ ఉపయోగపడే పార్క్గా అభివృద్ధి చేయమని విన్నవిం చుకుంటున్నాం పార్క్లో పిల్లల ఆట ప్రదేశం ఊయలలు, స్లైడ్లు, పెద్దల కోసం జాగింగ్/వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, యోగా ప్లాట్ఫాం. వృద్ధుల కోసం షేడ్ ఉన్న బెంచీలు, ధ్యానం/విశ్రాంతి ప్రదేశం. అందరికీ ఉపయోగ పడే సౌకర్యాలు పచ్చదనం, లైటింగ్, నీటి సదుపాయం, డస్ట్బిన్లు, టాయిలెట్ బ్లాక్. ఇలా అందంగా పార్క్ రూపం లో ఇది ఏర్పడితే మా కాలనీ వాసులందరికీ ఆరోగ్యపరంగా, సామాజికంగా ఉపయోగకరం గా ఉంటుంది.పిల్లలకు ఆటలు ఆడుటకు,పెద్దలకు వ్యాయా మం, వృద్ధులకు విశ్రాంతి లభిస్తాయి.అందువల్ల మా వినతిని దయచేసి పరిగణించి, మా కాలనీ పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా కాలనీ ప్రజలు కోరడమైనది అలాగే ఎన్ హెచ్ 63 రోడ్డు నుండి శ్రీ సోనియా గాంధీ కాలనీకి మరియు భీమ్ రెడ్డి కాలనీకి జయ నగర్ కి శ్రీ చౌడేశ్వరి వివర్స్ కాలనీకి సరైన రహదారి లేదు గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నోసా ర్లు వినతి పత్రాలు సమర్పిం చిన గతంలో కమిషనర్ల పబ్బం కడుక్కొని పోయిన వారే గాని పని చేసిన దాఖలాలు లేవు నలుగురు కమిషనర్లు మారి పోయారు గాని కాలనీ ప్రజలకు సరైన న్యాయం జరగలేదు మొన్న కృషిన వర్షం వల్ల వరదల్లో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు స్కూల్ పిల్లలు రాకపోకలకు చాలా ఇబ్బంది పడ్డారు కనుక ప్రస్తుతానికి మట్టి రోడ్డు అయి న వేసి త్వరలో మా కాలనీ రోడ్డు సమస్యను పరిష్కరించ వలసిందిగా కోరుతున్నామ న్నారు.

# గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ పరిధిలో ఆర్ఎంపీ డాక్టర్ల ఆగడాలకు అడ్డు కట్టలేసి నాధుడే లేడా

**గార్లదిన్నె ఆగస్టు 19 ప్రజా జ్యోతి న్యూస్** గుడి వినే ప్రార్ధనల కన్నా ఆసుపత్రులు వినే ప్రార్ధనలు ఎక్కువ, దేవుడి తర్వాత ప్రతి ఒక్కరూ చేతులెత్తి మొక్కేది ఒక్క డాక్టర్లకు మాత్రమే. ఇలాంటి సెంటిమెంట్లని ఆదాయ వనరులుగా మార్చుకొనే దురాలోచన చేశారు ఏమో తెలియదు కానీ, జ్వరానికి తలనొప్పికి ఏ టాబ్లెట్ వేసుకోవాలి తెలిసిన వారందరూ కూడా డాక్టర్లుగా చలామణి అవుతూ, తమ జేబులు నింపుకుంటూ ప్రజల ప్రాణాలను మాత్రం గాలిలో దీపంలా వదిలేస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహము లేదని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతులు లేని క్లినిక్లను చూస్తేనే అర్ధమవుతుంది. కేవలం ప్రధమ చికిత్స మాత్రమే చేయవలసిన కొందరు ఆర్.ఎం.పీ డాక్టర్లు సూది మందు వేయడం దగ్గర నుంచి చిన్నపాటి శస్త్రచికిత్సలు కూడా చేయడానికి సాహసిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. అదే తరహాలోనే కల్లూరు కేంద్రంలోని ఓ ప్రైవేటు క్లినిక్ గా పిలవబడే చోట ప్రథమచికిత్స కోసం ఓ వ్యక్తి వెళ్లగా ఏదో తెలియని సూది మందు ఇవ్వడంతో రోగి పరిస్థితి విషమంగా మారడం వల్ల అప్పటికప్పుడే దగ్గరలో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నటువంటి తరుణంలో రోగి ప్రాణాలు కోల్పోయినట్లు కల్లూరు గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. రోగులు ఇబ్బంది పడిన విషయం కూడా తెలిసినదే. జరుగుతున్న వాటిలో అతి తక్కువ శాతం మాత్రమే బయటకు వస్తూ ఇలాంటి చాలా సమస్యలను వారి మాయాజాలంతో కప్పిపుచ్చే ప్రయత్నాలు కోకోల్లలుగా ఉన్నాయని ప్రజలు ఆరోపణలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. మరికొందరు అయితే కేవలం మెడికల్ స్టోర్లో మందులు ఇవ్వడం మాత్రమే తెలిసిన వారు కూడా భుజాన బ్యాగ్ వేసుకొని ద్విచక్రవాహనంలో పల్లేపల్లేలు తిరుగుతూ డాక్టర్లుగా చలామణి అవుతూ, సూది మందు దగ్గర నుంచి సెలైన్ బాటిల్ కూడా పెడుతూ ధనార్జన ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి ఘటనలు గార్లదిన్నె, కల్లూరు సింగనమల మండలాలలోని మారుమూల పల్లెటూర్లలో విరివిగా దర్శనమిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం కంటచూసిన పాపాన కూడా పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ అధికారులు తనిఖీలు ఉన్న రోజు ఇలాంటి వారు ముందుగానే సమాచారం తెలుసుకొని అధికారులు వచ్చే సమయానికి తమ షాపుల షట్టర్లను క్లోజ్ చేస్తారు. అలాంటి సందర్భాలలో అధికారులు తనిఖీలు తూతూమంత్రంగా చేస్తారో లేకపోతే



ముడుపులు దండుకుంటూ వారు కూడా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నారు తెలియని అయోమయ పరిస్థితిలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అనేక వాదనలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు తగిన విధంగా పటిష్టమైన చర్యలు తీసుకొని ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయకపోతే ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని తక్షణమే ఇలాంటి వాటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈ నెల 30 వ తేదీ విశాఖలో జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం

- కార్యకర్తలకు సందేశం అందించనున్న పార్టీ అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ప్రతీ ఒక్క క్రియాశీలక కార్యకర్త తరలి రావాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అద్యక్షులు పిసిని చంద్రమోహన్

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 30 వ తేదీ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం లో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అద్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మెన్ ,పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో విశాఖ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీ జరగనున్న విస్తృత స్తాయి సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు సందేశం ఇవ్వనున్నారన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాల నిర్వహణ కూటమి స్ఫూర్తిని ,కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం పై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారన్నారు. ప్రతీ ఒక్క క్రియాశీలక కార్యకర్త ,క్రియాశీలక వాలంటీర్లు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి,ఎమ్మెల్సీ ,ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ , జనసేన పార్టీ ఎం.ఎల్. ఏ లు పంచి కర్ల రమేష్ బాబు , వంశీక్రి యాదవ్ , నిమ్మక జయకృష్ణ , సుందర రావు విజయ్ , కమిటీ అధ్యక్షులు కల్యాణం శ్రీనివాస్ , ఏపీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్ పర్సన్ గంగులయ్య , జి.వి.ఎం సి డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రావు,జనసేన పార్టీ నాయకులు పి.వి.ఎస్.ఎం రాజు , రాష్ట్ర డైరెక్టర్లు శివ దత్త ,గర్భాన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# అర్హత గల వికలాంగుల పింఛన్ తొలగించడం అన్యాయం



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 19** కర్నూలు...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగి గతంలో పింఛను పొందుతున్న వికలాంగులకి రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్ తొలగించడం అన్యాయమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. మంగళవారం నాడు స్థానిక సి.ఆర్.భవన్ నందు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప,ఎన్.లెనిన్ బాబు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీ ప్రకారం అమలు చేస్తున్నప్పటికీ చాలా గ్రామాల్లో అన్ని అర్హతలు ఉన్న వికలాంగులకి రీ వెరిఫికేషన్ పేరుతో నిజమైన అర్హులకు కూడా ఫించన్ తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అర్హత లేని వారినీ తొలగించడంలో ఎలాంటి అభ్యంతరం లేదని కానీ నిజమైన అర్హత కలిగిన వారిని తొలగించడం అన్యాయమని ఆయన విమర్శించారు.అందుకు ఉదాహరణ క్రిష్ణగిరి మండలం సిహెచ్ ఎర్రగుడి గ్రామపంచాయతీలోని సంఘాల గ్రామానికి చెందిన కురువ మహేష్ కూతురు కురువ మాధవి పుట్టుకతో వికలాంగురాలు అయినప్పటికీ గతంలో ఫించన్ వస్తున్నప్పటికీ ఇప్పుడు తొలగించడం అన్యాయమని ఇలా నిజమైన అర్హులు ఫించన్ పై ఆధారపడి జీవిస్తున్నారని, వారి పింఛన్ తొలగించడం బాధాకరమన్నారు,నిజమైన అర్హులు జిల్లావ్యాప్తంగా చాలామంది ఫించన్ పోయి తీవ్ర ఆందోళన చెందుతున్నారని,దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిజమైన అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం,కె. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు నోటీసులు






**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 19 కర్నూలు** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు కల్లూరు తాహసిల్దార్ కార్యాలయం వారు నోటీసులు అందజేశారు ఈ మేరకు గత ఆరు సంవత్సరాల నుండి ఎటువంటి ఎలక్షన్లలో పోటీ చేయని రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీ కి నోటీసులు అందజేశారు.138 – పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నందు డోర్ నెంబర్ 70 – 125– –71, హైవే కల్లూరు టౌన్ 518003 పార్టీ అధినేత అయిన వేముల సుధాకర్ గారికి నోటీసులు అందజేశారు

## పోగొట్టుకున్న బంగారు గొలుసు అందజేసిన పోలీసులు



**గుంతకల్లు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** సోమవారం రాత్రి 8 గంటల సమయంలో కసాపురం దేవాలయమునకు దర్శనార్థము బళ్లారికి చెందిన దానాంజనేయులు మరియు వారి భార్య కూతురుతో స్వామివారి దర్శనానికి వచ్చి ఉండగా కూతురికి సంబంధించిన సుమారు 15 గ్రాములు కలిగిన బంగారు చైను జారి పడి పోయినదని, కసాపురం ఎస్సై టి పి. వెంకటస్వామి కి ఫోన్ ద్వారా బాధితులు ఫిర్యాదు చేయగా వెంటనే కానిస్టేబుల్ కే ఓబులేష్ ను అప్రమత్తం చేసి, సీసీ ఫుటేజ్ లో అజ్ఞాత భక్తురాలు చైన్ తీసుకుని కేసరి సదనం వైపు వెళ్లడం గమనిం చి కొంతమంది కసాపురం గ్రామస్తులతో వెళ్లి ఆమె నుండి చైను రికవరీ చేసి ఫిర్యాదుదా రులకు అందించడం జరిగినది. ఫిర్యాదుదారు కసాపురం పోలీసులకు మరియు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**తాళ్లపూడి, ఆగస్టు19, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూ డి మండలం ప్రక్కిలంక టీ జంక్ష న్ నందు ఉన్న శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ ను డిఎం అండ్ హెచ్ ఓ కె.వెంకటే శ్వరరావు ఆకస్మికతనిఖీచేశారు.మలేరియా, డెంగ్యూ, వంటి అనేక సీజన్ వ్యాధుల పై డాక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. హాస్పిటల్ సదుపాయాలు సేవలపై డిఎం హెచ్ఓ సంతృప్తి చెందారని డాక్టర్ చరణ్ మరియు డాక్టర్ భవ్య శ్రీనివాస అన్నారు. స్మార్ట్ హాస్పిటల్ నందు అందించే సేవలు, సదుపాయాలను డిఎంహెచ్ఓ కి వివరించామని పెన్నాడ నరసింహ మూర్తి తెలిపారు

## సత్యసాయి మందిరంలో మెగా మెడికల్ క్యాంపు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం సత్యసాయి సేవా మందిరంలో జేమ్స్ హాస్పిటల్ ,రాగాలు వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరానికి పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు బి సాయి తేజ , ఆర్ సురేష్, డాక్టర్ అప్పలకొండ , సతీష్ , భవ్య ,మురళీ కృష్ణ ఉచితంగా తమ వైద్య సేవలను అందించారు. తగిన సూచనలు ,సలహాలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారిని జేమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీటితో పాటు 23 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎం సింహాచలం ,సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ , సభ్యులు పాల్గొన్నారు.

## బాపట్ల కమిషనర్ పర్యటన నిరుపేద పిల్లలకు ట్యూషన్ ప్రారంభం



**బాపట్ల ఆగస్టు 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి మంగళవారం ఉదయం పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులను పర్యటించారు. పారిశు ధ్య రిజిస్టర్ను పరిశీలించి, వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి, నీరు నిలిచిన చోట యాంటీ లార్వా పిచికారి, ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు.అనంతరం 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కమిషనర్ విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో చదువుతున్న వారు ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందిన వారని గుర్తించి, వారికి ట్యూషన్ సదుపాయం కల్పించేందుకు ముందుకు వచ్చారు. అదే రోజున సాయంత్రం సుమారు 20 మంది విద్యార్థుల కోసం ఉపాధ్యాయుడిని నియమించి ట్యూషన్ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాభివృద్ధి కోసం చూపుతున్న ఆసక్తికి కమిషనర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ ఐక్యతా అవార్డ్ ను అందుకున్న డా తిరువీధుల రాజరాజేశ్వరి.

**పోడూరు, ఆగస్టు 19,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ నుండి నేషనల్ యూనిటీ అవార్డ్ (జాతీయ ఐక్యతా అవార్డ్ ) -2025 ను హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం లో జరిగిన అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో మంగళవారం అవార్డ్ అందుకున్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాల సభకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ జాతీయ కార్యదర్శి డా ఉదయశ్రీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ విధాన పరిషత్ మాజీ డిప్యూటి ఛైర్మన్ యం యల్ సి డా బండ్ల ప్రకాష్ ,ఆత్మీయ అతిథులుగా యం యల్ సి మక్కన సింగ్ రాజ్ థకూర్, తెలంగాణ విధాన పరిషత్ సభ్యులు బొగ్గరపు దయానంద గుప్త, ప్రముఖ విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి హాజరయ్యారు.డా బండ్ల ప్రకాష్ మాట్లాడుతూ సామాజిక సేవారంగంలో తనదైన ముద్ర వేసిన డా తిరువీధుల రాజరాజేశ్వరికి అవార్డ్ ప్రకటించటం చాలా ఆనందంగా ఉందన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరి పట్ల అనురాగాన్ని కురిపిస్తూ సమైక్యతా భావనతో మెలగటం నేటి కాలంలో చాలా అరుదుగా జరుగుతుందని కానీ రాజరాజేశ్వరి మేడం సమాజంలో అందరినీ కలుపుకుంటూ భావితరాలకు



మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు.కొంతమంది అవార్డులకోసం పరిగెడుతుంటారని కొంతమందికి అవార్డులే వెతుకుంటూ వస్తాయని ఆ రెండవ కోవకు చెందిన వ్యక్తే రాజరాజేశ్వరని అభినందనలు తెలియజేస్తూ అవార్డ్ ను ప్రధానం చేస్తున్నామన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాశ్వరి కి అవార్డ్ రావటం పట్ల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్ధినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏలేశ్వరం టౌన్ వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ఉత్తమ వీఆర్వో కిషోర్ కే ఘన సన్మానం

**కాకినాడ ఆగస్టు 19 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ఏలేశ్వరం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ఉత్తమ విఆర్వో అవార్డు అందుకున్న అవసరాల కిషోర్ పలువురికి ఆదర్శప్రాయుడని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు అన్నారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కలెక్టర్ సగిలి షన్మోహన్ మరియు ఇతర ముఖ్య అధికారుల చేతుల మీదుగా ఉత్తమ విఆర్వో అవార్డు పొందిన ఏలేశ్వరం విఆర్వో అవసరాల కిషోర్ ని వైఎస్ఆర్సిపి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు,రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి ఆధ్వర్యంలో బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా టౌన్ వైసీపీ నాయకులు విఆర్వో అవసరాల కిషోర్ ఉత్తమ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు ,రివార్డులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దలే కిషోర్, సుంకర హైమావతి రాంబాబు,సామంతుల హైమావతి సూర్యకుమార్, కోరాడ రామలక్ష్మి ప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు వాగు బలరాం ,పైలా విజయ్ కుమార్, దేగల చంద్రమౌళి ,పేకల జాన్, దత్తి రాజా, లోగీసు శేఖర్,పట్టా సుబ్బారావు, టౌన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు అన్నదానం చేయడంలో ఉన్న తృప్తి మరెందులోనూ లేదు

**రాయచోటి మార్కెట్ యార్డులో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, ఆగస్టు 19 ప్రజా జ్యోతి** రాయచోటి మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను మంగళవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు 05 రూపాయలకే భోజనం అందించాలనే సదుద్దేశంతో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్... ఈ అన్నా క్యాంటీన్లకు సహకారం అందిస్తూ పేదలకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఈ ట్రస్టు ద్వారా రాయచోటి లోని రెండు అన్నా క్యాంటీన్ కు ప్రతినెల దాదాపు 3 లక్షల రూపాయలు సహకారం అందిస్తూ పేదలకు ఉచితంగా అన్నదానం చేస్తోందన్నారు. పేదలకు ఉచితంగా అన్నదానం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ కలగదని ఈ సందర్భంగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు జిలాని భాష, బాబు రెడ్డి టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరు లో వైద్య శిబిరం..



**కొత్తూరు ఆగస్టు 19 ప్రజా జ్యోతి న్యూస్..** భారీ వర్షాల నేపథ్యంలో జ్వరాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వైద్య సిబ్బంది మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## అతిధి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తు ఆహ్వానం

**గుంతకల్లు ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్.కె.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బోటనీ, ఎకనామిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు కామర్స్ విభాగాలలో ఖాళీలు ఉన్నందున అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆసక్తి గల అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులు సమర్పించవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ లక్ష్మయ్య తెలిపారు. వివరాల కోసం మరియు దరఖాస్తు విధానం గురించి తెలుసుకోవడానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య ని సంప్రదించండి.

## యూరియా కొరతపై నిరసన తెలిపిన ఎంపీ వంశీకృష్ణకు అభినందనలు

**జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

**జగిత్యాల :** తెలంగాణకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించడంతో రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిరసన తెలుపడాన్ని రైతులతో పాటు జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అభినందించారు. మంగళవారం కిషన్ రెడ్డి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వడమే కాకుండా పార్లమెంట్ ముందు ఎంపీ వంశీకృష్ణ నిరసన తెలుపడంరైతాంగం పట్ల అయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.యూరియా కోసం రైతులు పడుతు న్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగినంత యూరియాను అందించాలని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతుల కోసం పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వాన్ని నీలదీసిన ఎంపీ వంశీకృష్ణ ను రైతులు అభినందిస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువకుడైనా ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇది నామ్ కే వాస్తే ప్రభుత్వం

**హైదరాబాద్ :** గత పది రోజులుగా ఏ వార్త పత్రికల్లో చూసినా ముఖ్యమంత్రి సమీక్షా నిర్వహించారని, జిల్లా ఇంచార్జ్ మంత్రులు పరిశీలిస్తున్నారు అని,అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపితే ఏం జరుగుతుంది అనే దానికి నిదర్శనం నిన్న రామంతాపూర్ లో ఆరుగురు మృతి చెందిన సంఘటన ఈ ప్రభుత్వం నామ్ కే వాస్తే నా, కాంకే వస్తే నా అని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్

## అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు అందక 15.మంది గిరిజన రైతులకు ఇక్కట్లు



**అనంతగిరి మండలం ఆగస్టు 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** కూటమి ప్రభుత్వం వచ్చింది. పాలన బాగుంటుందని సంబరపడుతున్న గిరిజనులకు నిరాశ ఎదురవుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండలం. లంగుపర్తి గ్రామ పంచాయతీ పరిధి చీడివలస గ్రామానికి చెందిన 15.మంది గిరిజన రైతులకు అ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మంజూరు కావలసిన డబ్బులు నేటికీ మంజూరు కాలేదని ఒక్కొక్క రైతుకు ఏడువేల రూపాయలు వారి. వారి బ్యాంకు ఖాతాలో జమ కావలసి ఉండగా జమ కాకపోవడంతో గిరిజన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని. లంగుపర్తిగ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు వరబోయిన సాంబ మూర్తి మంగళవారం నాడు ప్రజా జ్యోతి కికలిసి తెలిపారు. గతంలో రైతులకు డబ్బులు అందాయని కానీ ఈఏడాది ఏ కారణంచేత డబ్బులు జమకాలేదో అర్థం కాక రైతులు ఇబ్బంది పడుతున్నారని కూటమి ప్రభుత్వం వచ్చింది పాలనబాగుంటుందినీ సంబర పడితే నిరాశ ఎదురవుతుందని నిరాశే ఎదురు అవుతుందని గిరిజను రైతులుచెప్పి వాపోయారని అధ్యక్షుడు సాంబ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కొరకు గ్రామ సచివాలయానికి రైతులు వెళ్తే సంబంధిత ఉద్యోగి లేరని ఏం చేయాలో అర్థం కాక రైతులు లబో.దిబో మంటున్నారని సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైతులకున్యాయం చేయాలని ఆయన కోరారు.

## అతివేగ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ 23 కేసులు నమోదు



**విజయనగరం ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రహదారి ప్రమాదాల నియంత్రణ కోసం విజయనగరం జిల్లా పోలీసు ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఆగస్టు 11 నుండి 17 వరకు నిర్వహించిన తనిఖీల్లో అతివేగంగా వెళ్ళిన వాహనాలపై 23 కేసులు నమోదు చేసి 25,665 జరిమానాలు విధించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ తెలిపారు. బ్లాక్ స్పాట్స్, హైవేలు, ప్రధాన కూడళ్ళ వద్ద విస్తృత తనిఖీలు జరిపినట్టు ఎస్పీ వివరించారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి, రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## కన్నబాబు తండ్రివి యోగం సానుభూతి తెలియజేసిన ముదునూరి



**కాకినాడ ఆగస్టు 19 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ రూరల్ వైస్సార్సీపీ ఇంచార్జ్ ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్సీపీ రీజినల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ స్వర్గస్తులు అయిన సందర్భంగా కన్నబాబు ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మురళిరాజు కురసాల సత్యనారాయణ మంగళవారం ఉదయం స్వర్గస్తులైనారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు

## జ్ఞాపకాలకి గుర్తుగా సజీవంగా ఉండేవి ఫోటోలు.




**పోడూరు, ఆగస్టు 19,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఫోటో ప్రోసెస్1837లో లూయిస్ డగ్గర్, జోసెఫ్ నైస్ ఫోర్ అనే ఫ్రెంచ్ దేశస్థులు ఇన్వెన్షన్ చేశారు. ఈరెండు శతాబ్దాలలో ఫోటోగ్రఫీ విధానమే మారిపోయింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2010 ఆగస్ట్19న మొదలైంది. ఫోటోగ్రఫీ ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తోంది. ప్రతిభావంతులైన ప్రతిభగల ఫోటోగ్రాఫర్ లకి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని సూర్య కుమార్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం పోడూరు మండలం చింతలగరువు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ సేకరించిన కెమేరాలను పాఠశాలలో ప్రదర్శించి, ఫోటోగ్రఫీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి అంగ రంగ వైభవంగా వేడుకలు



**ప్రజా జ్యోతి గుత్తి రిపోర్టర్ రామ్మోహన్** గుత్తి మండలంలోని కె ఉబిచర్ల గ్రామంలో శ్రీ కృష్ణుని వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.మొదట శ్రీకృష్ణుని ప్రతిమాకి అభిషేకం నిర్వహించి ధూప,దీప నై వేద్యాలను అర్పించారు.శ్రీకృ ష్ణుని అట పాటలునృత్యాలతో,శ్రీ కృష్ణుని నామాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం పల్లకి మీద శ్రీకృష్ణుడుని వుంచి యువ కులు,చెక్క భజనలతో,శ్రీ కృష్ణుని నామాలతో గ్రామంలో పూలు చ ళ్ళుతు ఊరేగింపు నిర్వహించా రు.అనంతరం భక్తులకు అన్నదా న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్ర భోదనందా శిశువులు మరియు గ్రామా ప్రజలు తదితరులు పాల్గొ న్నారు

# బిజినెస్

## గృహ రుణాలపై ఎస్బీఐ బాదుడు




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) గృహ రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే నూతన రుణ గ్రహీతలపై మాత్రమే 25 బేసిస్ పాయింట్లు (పావు శాతం) పెంచుతున్నట్లు శనివారం వెల్లడించింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు వెల్లడించింది. ముఖ్యంగా సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న ఖాతాదారులపై ఇది ఎక్కువ ప్రభావం చూపనుందని తెలిపింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా వడ్డీ రేట్లను పెంచింది. ఇతర బ్యాంక్‌లు కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకొవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాల వ్యవధిని బట్టి ఉండనుంది. ఇప్పటివరకు ఎస్బీఐ గృహ రుణ రేట్లు 7.50 శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా పెంపునతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. సిబిల్ స్కోరు తక్కువగా ఉండేవారికి ఇకపై అధిక వడ్డీ రేట్లను చెలించాల్సి ఉంటుంది."సిబిల్ స్కోరు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆధారంగా విధించే వడ్డీరేట్లలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేసింది. గృహ రుణాలపై మార్జిన్ పెంచుకునేందుకే వడ్డీరేట్లను పెంచాం. ఈ పెంపు కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే. ఇప్పటికే తీసుకున్న గృహరుణాలకు ఇది వర్తించదు" అని ఎస్బీఐ వర్గాలు స్పష్టం చేశాయి. యూనియన్ బ్యాంక్ రుణ రేట్లు గతంలో 7.35శాతం ప్రారంభం కాగా.. ఇప్పుడు దాన్ని 10 బేసిస్ పాయింట్లు పెంచి 7.45 శాతానికి చేర్చింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటును 5.5 శాతానికి తగ్గించింది. అయినప్పటికీ బ్యాంక్‌లు వడ్డీ రేట్లను పెంచడం ఆర్థిక వ్యవస్థలో బలహీనత సంకేతాలను స్పష్టం చేస్తోన్నాయి.

## ఎల్ఐసీ పాలసీదారులకు సువర్ణావకాశం..!




వైద్య, ఆరోగ్య అవసరాలపై ఎటువంటి రాయితీ ఉండదని కంపెనీ తన ప్రకటనలో తెలిపింది. ప్రీమియం చెల్లింపు కాలంలో గడువు ముగిసిన, పాలసీ వ్యవధి పూర్తి కాని పాలసీలను ఈ ప్రచారంలో తిరిగి ప్రారంభించవచ్చు. దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక పెద్ద ప్రకటన చేసింది. ప్రభుత్వ రంగ ఎల్ఐసి నిలిపివేసిన వ్యక్తిగత బీమా పాలసీని తిరిగి ప్రారంభించాలని ఒక ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ప్రత్యేక ప్రచారం ఒక నెల పాటు నిర్వహించనుంది. నిలిపివేసిన బీమా పాలసీని తిరిగి ప్రారంభించాలని కోరుతూ ఆగస్టు 18న ఓ ప్రచారాన్ని ప్రారంభించింది ఎల్ఐసీ. ఈ ప్రచార కార్యక్రమం 2025 సెప్టెంబర్ 17 వరకు కొనసాగుతుంది. దీని పాలసీని తిరిగి ప్రారంభించడానికి ఆలస్య రుసుములో ఆకర్షణీయమైన డిస్కౌంట్లు అందించనుంది. ఈ పథకం కింద అన్ని నాన్-లింక్డ్ అంటే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ పథకాలకు ఆలస్య రుసుములపై 30 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నట్లు ఎల్ఐసి ఒక ప్రకటనలో తెలిపింది. పునరుద్ధరణకు అర్హత ఉంటే గరిష్టంగా రూ. 5000 వరకు ఉంటుంది. అదే సమయంలో మైక్రో ఇన్సూరెన్స్ పాలసీ (తక్కువ ఆదాయ కుటుంబం లేదా వ్యక్తికి బీమా పాలసీ) కోసం ఆలస్య రుసుములపై 100 శాతం తగ్గింపు ఇస్తున్నారు. ఈ ప్రత్యేక పునరుద్ధరణ ప్రచారం కింద పాలసీ నిబంధనలు, షరతులు నెరవేరితే మొదటి చెల్లించని ప్రీమియం తేదీ నుండి 5 సంవత్సరాలలోపు పాలసీని ప్రారంభించవచ్చు.

# కేంద్రం సంచలన నిర్ణయం!






భారతదేశంలో ఎసి అమ్మకాలు ఇప్పటికీ చాలా తక్కువగా ఉందని, ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే కేవలం 9-10 శాతం మాత్రమే ఉందని గోద్రేజ్ అప్లయెన్సెస్ బిజినెస్ హెడ్ కమల్ నంది అన్నారు. తక్కువ జీఎస్టీ వల్ల ఏసీలు మరింత సరసమైనవిగా మారతాయి. జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 28 శాతం జిఎస్‌టి స్లాబ్ నుండి ఎయిర్ కండిషనర్లు తొలగించి 18 శాతం జిఎస్‌టి స్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. ప్రభుత్వ ఈ ప్రతిపాదనతో గృహోపకరణాలను తయారు చేసే కంపెనీలు రాబోయే పండుగల సమయంలో మంచి అమ్మకాలను ఆశిస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణ అమలు తర్వాత వివిధ మోడళ్లను బట్టి ఏసీల ధరలు రూ.1500 నుండి రూ.2500 వరకు తగ్గుతాయి. ప్రభుత్వం ఇటీవల ఆదాయపు పన్నును తగ్గించడం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును సవరించిన తర్వాత ధరలలో ఈ తగ్గింపు జరగబోతోంది. ఈ నిర్ణయం తర్వాత ఏసీలకు ప్రాముఖ్యత పెంచడమే కాకుండా 'ప్రీమియం ఎసి'లకు డిమాండ్‌ను పెరుగుతుంది. ఇక్కడ ప్రజలు ఖర్చు ప్రయోజనాల కారణంగా తక్కువ విద్యుత్తును వినియోగించే మోడళ్లను కొనుగోలు చేస్తారు. దీనితో పాటు 32 అంగుళాల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న టీవీలపై జీఎస్టీ స్లాబ్‌ను ప్రస్తుత 28 శాతం నుండి 18 శాతానికి తగ్గించడంలో టీవీలు చౌకగా మారనున్నాయి. దీనిని గొప్ప నిర్ణయంగా అభివర్ణిస్తూ.. బ్లూ స్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి. త్యాగరాజన్ ప్రభుత్వం ఈ మార్పులను త్వరగా అమలు చేయాలని కోరారు. ఎందుకంటే ప్రజలు ఇప్పుడు రూమ్ ఎయిర్ కండిషనర్లు కొనుగోలు చేసే ముందు నిర్ణయం అమలు కోసం వేచి చూస్తున్నారు. ఇప్పుడు ఆగస్టులో ఎవరూ ఎసి కొనరు, వారు సెప్టెంబర్ లేదా అక్టోబర్ 1 వరకు వేచి ఉంటారని త్యాగరాజన్ అన్నారు. పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా చైర్మన్ మనీష్ శర్మ మాట్లాడుతూ.. ఇంధన సామర్థ్యం గల ఉత్పత్తులపై పరిశ్రమ దాదాపు 12 శాతం జీఎస్టీ, మిగిలిన ఉత్పత్తులపై 18 శాతం జీఎస్టీని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే ఏసీలు, ఇతర ఉపకరణాలపై జిఎస్‌టి ని 28 నుండి 18 శాతానికి తగ్గించిన పరిస్థితిలో మార్కెట్‌లో ధరలు నేరుగా 6-7 శాతం తగ్గుతాయి. ఎందుకంటే సాధారణంగా జీఎస్టీ బేస్ ధరపై విధించనున్నారు. అందుకే ఇది అపూర్వమైనది అని ఆయన అన్నారు. దీని వలన మోడల్‌ను బట్టి తుది వినియోగదారునికి ఎసి ధర రూ.1,500 నుండి రూ.2,500 వరకు తగ్గుతుందని శర్మ అన్నారు. అదేవిధంగా భారతదేశంలో ఎసిఅమ్మకాలు ఇప్పటికీ చాలా తక్కువగా ఉందని, ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే కేవలం 9-10 శాతం మాత్రమే ఉందని గోద్రేజ్ అప్లయెన్సెస్ బిజినెస్ హెడ్ కమల్ నంది అన్నారు. తక్కువ జీఎస్టీ వల్ల ఏసీలు మరింత సరసమైనవిగా మారతాయి. అనేక కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సూపర్ ప్లాస్ట్రోనిక్స్ సీఈఓ అవనీత్ సింగ్ మార్వా మాట్లాడుతూ.. 32 అంగుళాల కంటే పెద్ద స్మార్ట్ టీవీలపై జీఎస్టీ తగ్గించడం వల్ల అమ్మకాలు 20 శాతం పెరుగుతాయని అన్నారు.

# తయారీకి అధిక టారిఫ్‌ల ముప్పు



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు భారత తయారీ రంగానికి ముప్పుగా మారాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు దేశ ఎగుమతి రంగాన్ని సంక్షోభంలోకి నెట్టనున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాలు తీవ్ర సవాళ్లను ఎదుర్కోనున్నాయి. అధిక టారిఫ్‌లతో మేక్ ఇన్ ఇండియా ద్వారా భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాలనే కేంద్ర లక్ష్యం నీరుగారనుందని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. యూఎస్ చర్యలు తయారీకి పెద్ద ఎదురుదెబ్బగా మారనున్నాయని హెచ్చరికలు వస్తోన్నాయి. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా దేశంలోని వస్త్ర రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని, అమెరికాకు ఎగుమతి చేస్తోన్న సుమారు 4 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.35వేల కోట్లు) విలువైన దుస్తులు ప్రమాదంలో పడ్డాయని అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఎగుమతుల ప్రమోషన్ కౌన్సిల్ (ఏఈపీసీ) సెక్రెటరీ జనరల్ మిథిలేశ్వర్ ఠాకూర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'అమెరికా గతంలో విధించిన 25 శాతం టారిఫ్‌కు అదనంగా 25 శాతం అదనపు సుంకాలను మోపింది. దీనివల్ల భారత దుస్తుల ఎగుమతులు అమెరికా మార్కెట్‌లో పోటీతత్వాన్ని కోల్పోతాయి. అమెరికాకు దుస్తుల ఎగుమతుల్లో భారత్ 33 శాతం వాటాను కలిగి ఉంది. టెక్స్‌టైల్ రంగానికి యూఎస్ అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటి. ఈ టారిఫ్‌ల వల్ల 80 శాతం సాధారణ దుస్తుల ఉత్పత్తులు దాదాపు 4 బిలియన్ డాలర్ల విలువ చేస్తాయి. టారిఫ్‌లతో ఇవి తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. సుంకాల పెరుగుదల ఎగుమతిదారులను భారీ ఆర్థిక ఒత్తిడికి గురి చేస్తాయి. ఫలితంగా ఆర్డర్‌లు రద్దు, ఆలస్యం, ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయి." అని ఠాకూర్ పేర్కొన్నారు. ఎఇపిసి వివరణ ప్రకారం.. భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల కనీసం బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొంది. ఈ టారిఫ్‌ల వల్ల భారత ఎగుమతిదారులు 5-6 శాతం పోటీ నష్టాన్ని ఎదుర్కోనున్నారని అంచనా. అమెరికన్ కొనుగోలు దారులు ఆర్డర్‌లను నిలిపివేస్తున్నారు, మరోవైపు ఇతర దేశాల వైపు మొగ్గ చూపుతున్నారు. దీనివల్ల భారత ఎగుమతిదారులు ధరలను తగ్గించి నష్టాలతో విక్రయించవలసి వస్తోంది. ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు మరియు ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఏఈపీసీ హెచ్చరించింది.

# స్పోర్ట్స్

## ఛాంపియన్‌కు షాకిచ్చిన మహరాజ్..
## రికార్డు విజయంతో సఫారీల బోణీ..!



పొట్టి సిరీస్ కోల్పోయిన దక్షిణాఫ్రికా వన్డే సిరీస్‌లో అదిరే బోణీ కొట్టింది. సమిష్టిగా రాణించి డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై రికార్డు విజయం సాధించింది. కైర్న్ మైదానంలో ఆల్‌రౌండ్ షోతో ఆసీస్‌కు వణుకుపుట్టించింది బవుమా సేన. మొదట ఏడెన్ మర్క్‌రమ్ (82), కెప్టెన్ తెంబ బవుమా(65)లు అర్ధ శతకాలతో భారీస్కోర్ చేసిన ప్రొటీస్ టీమ్.. అనంతరం ఆసీస్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. పేసర్లు ఆదిలోనే బ్రేకివ్వగా.. కేశవ్ మహరాజ్(5-33) ప్రధాన ఆటగాళ్లను వరుసగా పెవిలియన్ చేర్చాడు. దాంతో.. సఫారీ టీమ్ ఏకంగా 98 పరుగుల తేడాతో ఓడించింది. ఆస్ట్రేలియాను వాళ్ల సొంతగడ్డపై ఓడించడం ఏ జట్టుకైనా సవాలే. సమిష్టిగా రాణిస్తే తప్ప గెలుపు గడప తొక్కలేం. ఇప్పుడు వైట్ బాల్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా అదే వ్యూహాన్ని అనుసరిస్తోంది. పొట్టి సిరీస్‌లో అద్భుతంగా ఆడిన విజేతగా నిలవని సఫారీ జట్టు వన్డే ట్రోఫీలో బోణీ కొట్టింది. మైదానంలో ఎడెన్ మర్క్‌రమ్(82), తెంబా బవుమా(65), బ్రీట్జ్(57)లు అర్ధ శతకాలతో చెలరేగి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. అనంతరం ఛేదనలో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ తడబడుతూ సాగింది. తొలి వికెట్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(27), మిచెల్ మార్ష్ (88)లు అరవై రన్స్ జోడించి శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరి మెరుపులతో ఆసీస్ ఈజీగా గెలుస్తుందనిపించింది. కానీ, సుబ్రయణ్ తొలి దెబ్బ కొట్టగా.. ఆ తర్వాత కేశవ్ మహరాజ్(5-33) వికెట్ల వేటతో కంగారూలను వణికించాడు. మార్నస్ లబూషేన్(1), కామెరూన్ గ్రీన్(3), డేంజరస్ జోష్ ఇంగ్లిస్(5) .. అలెక్స్ క్యారీ(0)లను డగౌట్ చేర్చి మ్యాచ్‌ను సఫారీల వైపు తిప్పాడు. ఆఖర్లో బెన్ ద్వారుషి (33), నాథన్ ఎల్లిస్(14)లు కాసేపు పోరాడినా ఎంగిడి లోయర్ ఆర్డర్ కథ ముగించాడు. ఆడం జంపాను బౌల్డ్ చేయగా బవుమా బ్యాచ్ 98 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఐదు వికెట్లు తీసి ఆసీస్ నడ్డివిరిచిన మహరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆగస్టు 22 శుక్రవారం రెండో వన్డే జరుగనుంది.

## వన్డే ప్రపంచ కప్ కోసం టీమిండియా ప్రకటన..
## డ్యాషింగ్ బ్యాటర్‌కు దక్కని చోటు



భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న మహిళల వన్డే ప్రపంచకప్ కోసం? 15 మంది సభ్యుల భారత జట్టును ఇవాళ (ఆగస్ట్ 19) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధన కొనసాగనున్నారు. యువ డాషింగ్ బ్యాటర్ షఫాలీ వర్మకు ఈ జట్టులో చోటు దక్కలేదు. గాయం కారణంగా చాలాకాలం ఆటకు దూరంగా ఉన్న పేసర్ రేణుకా ఠాకూర్ టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చింది. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్ కూడా ఈ జట్టులో చోటు దక్కించుకుంది. తేజల్ హసబ్నిస్ , ప్రేమ రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్నూ మణి, సయాలీ సత్ఘరే స్టాండ్ బై ప్లేయర్లుగా ఎంపికయ్యారు. వరల్డ్‌కప్ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలవుతుంది. ఓపెనింగ్ మ్యాచ్‌లో భారత్, శ్రీలంక తలపడనున్నాయి. అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అక్టోబర్ 9న భారత్ సౌతాఫ్రికాతో తలపడుతుంది. అక్టోబర్ 12న ఆస్ట్రేలియా, అక్టోబర్ 19న ఇంగ్లండ్, అక్టోబర్ 23న న్యూజిలాండ్, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో టీమిండియా తలపడాల్సి ఉంది. వన్డే ప్రపంచకప్-2025 కోసం భారత మహిళల క్రికెట్ జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్‌కీపర్), యాస్తికా భాటియా (వికెట్‌కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రాణా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, రేణుకా ఠాకూర్ మెగా టోర్నీకి ముందు భారత్ స్వదేశంలో ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లోని తొలి వన్డే సెప్టెంబర్ 14న, రెండో వన్డే 17న, మూడో వన్డే సెప్టెంబర్ 20న జరుగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఒక్క మార్పు మినహా వరల్డ్‌కప్‌కు ప్రకటించిన జట్టునే కొనసాగించనున్నారు. ఆసీస్ సిరీస్‌లో అమన్‌జోత్ స్థానంలో సయాలీ సత్ఘరే ఆడనుంది.


## తెలుగమ్మాయికి వరల్డ్ కప్ ఛాన్స్..
## మంధానకు జోడీగా ప్రతీకా..!



ఏడాది తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసి అదరగొట్టిన షఫాలీ వర్మకు మహిళల వన్డే ప్రపంచ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. ఇంగ్లండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీచరణి తొలిసారి ప్రపంచ కప్ బెర్తు దక్కించుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలకు మరో నలభై రోజులు ఉంది. టోర్నీ సన్నద్ధతను దృష్టిలో ఉంచుకొని మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. సొంతగడ్డపై జరుగుబోయే వరల్డ్ కప్‌లో టైటిల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది భారత జట్టు. అందుకు తగ్గట్టుగా జట్టు కూర్పు ఉండాలని పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. కాబట్టి.. కొన్నిరోజులుగా వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న వాళ్లనే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై ఒక్క మ్యాచ్‌లో మెరిసి.. తాజాగా ఇండియా ఏ తరఫున విఫలైమన షఫాలీకి సెలెక్టర్లు షాకిచ్చారు. ఓపెనర్‌గా ఆమెను టీ20లకే పరిమితం చేస్తూ యువకెరటం ప్రతీకా రావల్‌కు తీసుకున్నారు. ఈమధ్యే మంధానకు జోడీగా దంచేసిన ప్రతీకా.. వరల్డ్ కప్‌లోనూ ఇన్నింగ్స్ ఆరంభించనుంది. వికెట్ కీపర్లుగా రీచా ఘోష్, యస్తికా భాటియాలు చోటు దక్కించుకోగా ఆల్‌రౌండర్లుగా దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్‌లు ఎంపికయ్యారు. బౌలింగ్ యూనిట్‌లో రేణుకా సింగ్, శ్రీచరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డిలు ఉన్నారు. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్ షురూ కానుంది.


వరల్డ్ కప్ స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్.





# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.




# ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?

## తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2 అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ ూజూఎ ఖఅఱజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com